



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# సౌర విద్యుదుత్పత్తి హబ్‌గా సీమ





- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్
- ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి
- వ్యవసాయ వ్యర్థాల సద్వినియోగమయ్యేలా యూనిట్ల ఏర్పాటు
- ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం
- రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం
- ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగావకాశాలు
- అమరావతి క్వాంటంవ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

2

*రాష్ట్రంలో సౌర విద్యుదుత్పత్తి పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునే అవకాశాలపై పూర్తిస్థాయి దృష్టి కేంద్రీకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్దఎత్తున ఏర్పాటుచేసి పునరుత్పాదక విద్యుత్ తయారీ అవకాశాలను ఆచరణలో తేవాలన్నారు. అందుకు అనుగుణంగా పునరుత్పాదక ఇంధన రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదక విద్యుత్‌ను భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లనూ ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలను లోతుగా చర్చించి.. ఆమోదం తెలిపారు.*

## పాఠ్యాంశాల నవీకరణ

- కాలేజీ విద్య రీ-ఓరియెంటేషన్
- ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం
- విద్యుత్ తీగలవల్ల ప్రమాదాలు జరగకూడదు
- ఆర్టీజీఎస్‌నుంచి శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు
- అవేర్ 2.0 మొబైల్ యాప్ లాంఛ్ చేసిన ముఖ్యమంత్రి

- వివరాలు 3 లో..



## జల సంరక్షణకు ఉద్యమంగా పనిచేద్దాం

- జల్‌జీవన్ మిషన్ 2.0కు ప్రాధాన్యం
- ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి
- 100 రోజుల స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం: పవన్‌కళ్యాణ్

- వివరాలు 7 లో..



## జూన్‌నాటికి వెలుగొండ పూర్తి

- మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం
- పనుల పరిశీలన, పురోగతిపై సమీక్ష

- వివరాలు 5 లో..

## మానవ తప్పిదంతోనే బస్సు ప్రమాదాలు

- 10 రోజుల్లో 10 వేల వాహనాల తనిఖీ
- డ్రైవర్ల పర్యవేక్షణకు ఏఐ ఆధారిత కెమెరాలు
- రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

5

## వైసీపీ చర్య దుర్మార్గం

- రౌడీ మూకలతో దాడులు విష సంస్కృతికి నిదర్శనం
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై దాడిని ఖండించిన సీఎం చంద్రబాబు
- అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాపై దాడి

- వివరాలు 3 లో..

## నీ విష సంస్కృతిని మానుకోవా?

- నీ తప్పులకు జనం ఛీకొట్టినా మారకుంటే ఎలా?
- జగన్‌ను నిలదీసిన విద్య మంత్రి లోకేష్
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై దాడికి ఖండన

- వివరాలు 3 లో..



## నిజాలు మాట్లాడితే దాడులా..

- మీడియా స్వేచ్ఛ అణచివేత హేయం
- జగన్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ ధ్వజం

- వివరాలు 9 లో..

### పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా

## ఏపీ అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖ

అధునాతన ఫైర్ టెండర్ వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు



*అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు.*

4

## రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేయాలి




- ప్రభుత్వం దృష్టిలో చిన్న పరిశ్రమ, పెద్ద పెట్టుబడులు రెండూ సమానమే
- పెట్టుబడులు గ్రౌండింగ్‌పై దృష్టి కేంద్రీకరించాలి
- ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీలను ట్రాక్ చేస్తాం
- 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం


4

## అమరావతిలో ఎన్ఎఫ్‌డీబీ రీజినల్ ఆఫీస్

- కేంద్ర ప్రభుత్వంనుంచి గ్రీన్ సిగ్నల్
- మత్స్యరంగానికి విస్తృత ప్రయోజనాలు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



- వివరాలు 7 లో..



చైతన్యరథం

# సౌర విద్యుదుత్పత్తి కేంద్రంగా సీమ



- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్
- ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి
- వ్యవసాయ వ్యర్థాల సద్వినియోగమయ్యేలా యూనిట్ల ఏర్పాటు
- ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం
- రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం
- ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగావకాశాలు
- అమరావతి క్వాంటంవ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో సౌర విద్యుదుత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్దఎత్తున ఏర్పాటు చేసి పునరుత్పాదక విద్యుత్‌ను తయారు చేసుకునేందుకు వీలుందని సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ జి సాయిప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ.39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుదుత్పత్తి చేసే సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశముందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్‌కు అనుసంధానించేలా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. దీనిపై స్పందించిన సీఎం సమీప భవిష్యత్తులో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాజస్థాన్‌లో సౌర విద్యుదుత్పత్తి జరుగుతున్నా.. పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఉందని.. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో కంజ్యూమర్ ప్రాడక్ట్స్ తయారీలో ఏపీ కీలకంగా మారాలని ముఖ్యమంత్రి సూచించారు. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపూర్‌లలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమలు ఏర్పాటయ్యేలా పెట్టుబడుల్ని ఆకర్షించాలన్నారు. రాష్ట్రంలో జీసీసీల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏపీ జీసీసీలకు కేంద్రంగా మారాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాల్లో వస్తున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులను ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. ఈ రంగాల్లో కాలుష్య కారకాలు లేకుండా ఇథనాల్ తరహా బై ప్రాడెక్టులు వచ్చేలా చూడాలని దీనికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేయాలన్నారు. దీనిపై కేంద్రంనుంచి సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.

### పారిశ్రామిక ప్రాజెక్టుల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలు

రాష్ట్రంలో వివిధ పెట్టుబడి ప్రతిపాదనతో వస్తున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవటంపై కూడా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోనేలా ఈ సేఫ్టీ స్టాండర్డ్స్‌ను నిర్దేశించాలన్నారు. ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ, బీఈఎస్‌లాంటి ప్రాజెక్టులు ఏర్పాటవుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేకంగా ఎస్ఓపీని సిద్ధం చేయాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిబంధనలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలను పారిశ్రామిక యూనిట్లు కలిగి ఉండాలని తేల్చి చెప్పారు. ఇటీవల రాష్ట్రంలోని బాణాసంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బాణాసంచా తయారీ యూనిట్లు, మిల్క్ డెయిరీలులాంటి అంశాల్లో ఉల్లంఘనలు లేకుండా ప్రామాణిక విధానాలు జారీ చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమరావతి క్వాంటం టవర్స్‌ను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూములు కేటాయించిన పర్యాటక ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని.. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదన్నారు.

### వేగంగా ప్రాజెక్టులు గ్రౌండింగ్

రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం పొందిన ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. వీటితోపాటు భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా సాకారమయ్యేలా చర్యలు చేపట్టాలని, ప్రత్యేకించి ఆయా ప్రభుత్వ శాఖలు వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. భారీ ప్రాజెక్టులపై ప్రతీ ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిద్దామని సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగాలన్నారు. పామాయిల్, కోకోలాంటి ఉద్యాన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలని సీఎం సూచించారు. ఉద్యాన ఉత్పత్తులు 200 లక్షల మెట్రిక్ టన్నులనుంచి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగాలన్నారు. దీనికి తగినట్టుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా పెరిగితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ప్రాడెక్టు పర్ఫెక్షన్‌పైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలని సీఎం సూచించారు. తాజాగా 16వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకు 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 9.6 లక్షలమందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 538 ఎంఓయూలకుగానూ రూ.11.38 లక్షల పెట్టుబడులు, 13.95 లక్షలమందికి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాల కల్పన జరుగనుంది.

### 16వ ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులు:

*మొత్తం ప్రాజెక్టులు: 31*
*మొత్తం పెట్టుబడి విలువ: రూ.39,436.84 కోట్లు*
*మొత్తం ఉద్యోగాలు: 1,11,278*

*విద్యుత్ రంగం:* మొత్తం 8 ప్రాజెక్టుల్లో రూ.12,552 కోట్ల పెట్టుబడులు. 69,070 ఉద్యోగావకాశాలు.

1. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ –కడప, అనంతపురం జిల్లాలు – రూ.1,391 కోట్ల పెట్టుబడి –190 ఉద్యోగాలు
2. క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ –కడప జిల్లా –రూ.1,391 కోట్ల పెట్టుబడి –190 ఉద్యోగాలు.
3. ఎస్సార్ రెన్యువబుల్స్ సోలార్ టు లిమిటెడ్ – కర్నూలు జిల్లా –రూ.1,327 కోట్ల పెట్టుబడి – 1,035 ఉద్యోగాలు.
4. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్ – కర్నూలు జిల్లా –రూ.2,714 కోట్ల పెట్టుబడి – 1,240 ఉద్యోగాలు
5. ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్ – అనంతపురం జిల్లా –రూ.1,714 కోట్ల పెట్టుబడి –220 ఉద్యోగాలు
6. పేస్ డిజిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ –కడప జిల్లా – రూ.745 కోట్ల పెట్టుబడి –345 ఉద్యోగాలు
7. ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ –పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఏలూరు, విజయనగరం జిల్లాలు – రూ.3,200 కోట్ల పెట్టుబడి –65,000 ఉద్యోగాలు
8. హెచ్‌హెచ్‌పీ ఎయిట్ ప్రైవేట్ లిమిటెడ్ –తిరుపతి జిల్లా –రూ.70 కోట్ల పెట్టుబడి –850 ఉద్యోగాలు

*ఐటీ, ఈ అండ్ సీ:* మొత్తం 11 ప్రాజెక్టల్లో రూ.18,210.36 కోట్ల పెట్టుబడులు. 36,411 ఉద్యోగాలు

9. ఇన్ఫోసిస్ లిమిటెడ్ –యండాడ, విశాఖపట్నం – రూ.750 కోట్ల పెట్టుబడి –7,000 ఉద్యోగాలు
10. క్రెడెన్స్ రియాలిటీ –తాళ్లవలస, విశాఖపట్నం – రూ.386.88 కోట్ల పెట్టుబడి –6,500 ఉద్యోగాలు
11. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – కాపులుప్పాడ, విశాఖపట్నం –రూ.425 కోట్ల పెట్టుబడి –2,500 ఉద్యోగాలు
12. శ్రీటెక్ డేటా లిమిటెడ్ –కాపులుప్పాడ, విశాఖపట్నం –రూ.1,800 కోట్ల పెట్టుబడి
13. పీజీ టెక్నోప్లాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ –శ్రీసిటీ, తిరుపతి జిల్లా –రూ.1,305 కోట్ల పెట్టుబడి. –2,910 ఉద్యోగాలు.
14. ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ –కుప్పం, చిత్తూరు జిల్లా –రూ.2,550 కోట్ల పెట్టుబడి –400 ఉద్యోగాలు.
15. ఐస్ప్రౌట్ బిజినెస్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ – విశాఖపట్నం –రూ.626.90 కోట్లు పెట్టుబడి – 12,500 ఉద్యోగాలు
16. ఆర్‌ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ –శ్రీ సత్య సాయి జిల్లా –రూ.10,239.78 కోట్ల పెట్టుబడులు – 3,017 ఉద్యోగాలు
17. సీ డాక్ –అమరావతి క్వాంటం వ్యాలీ –రూ.17 కోట్ల పెట్టుబడి –12 ఉద్యోగాలు.
18. పీక్యూ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్ –అమరావతి క్వాంటం వ్యాలీ –రూ.1.8 కోట్ల పెట్టుబడి –20 ఉద్యోగాలు.
19. క్వాంటం ఏఐ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ – అమరావతి క్వాంటం వ్యాలీ –రూ.108 కోట్ల పెట్టుబడి –1,552 ఉద్యోగాలు.

*పర్యాటక రంగం:* మొత్తం 2 ప్రాజెక్టుల్లో రూ.200.15 కోట్ల పెట్టుబడులు, 270 ఉద్యోగాలు


20. సన్ రే గ్రీన్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ – విజయనగరం –రూ.117.66 కోట్ల పెట్టుబడి – 150 ఉద్యోగాలు.
21. రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ –ఒంగోలు – రూ.82.49 కోట్ల పెట్టుబడి –120 ఉద్యోగాలు.

*ఫుడ్ ప్రాసెసింగ్:* మొత్తం 2 ప్రాజెక్టుల్లో రూ.1,222.73 కోట్ల పెట్టుబడులు. 550 ఉద్యోగాలు.

22. ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ –తిరుపతి – రూ.233.73 కోట్ల పెట్టుబడి –100 ఉద్యోగాలు.

- (మిగతా వివరాలు 3లో)

# పాఠ్యాంశాల నవీకరణ






- కాలేజీ విద్య రీ-ఓరియెంటేషన్
- ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం
- విద్యుత్ తీగలవల్ల ప్రమాదాలు జరగకూడదు
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు
- అవేర్ 2.0 మొబైల్ యాప్ లాంఛ్ చేసిన ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు.. కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యమూ జరగకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం ఆర్టీజీఎస్‌నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలి. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలి. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఇది కొనసాగాలి. ఇళ్ల నిర్మాణంతోపాటు... ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలి. సుమారు 2 లక్షలమంది ఇళ్ల స్థలాలు కోరినట్టు సర్వేలో తేలింది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇళ్ల నిర్మాణాన్ని ఎంతవేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదేస్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటినుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నాం. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నాం. రీచులవద్ద, స్టాక్ యార్డులవద్ద రవాణ పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు. దీనిపై పటిష్ట నిఘా పెట్టాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## కాలేజీ కరిక్యులంను రీ-స్ట్రక్చర్ చేయాలి

"కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉంది. ఈమేరకు అధ్యయనం చేయండి. యూనివర్శిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలి. ట్రెడిషన్ కోర్సులతో పాటు... డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులంను ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలి. ఈమేరకు కరికుల్యంను రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలి. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉంది. విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీతోపాటు... మిగిలిన యూనివర్సిటీలు కూడా ర్యాంకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉంది. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలి. ఈ మేరకు విద్యా శాఖ అధికారులు కృషి చేయాలి. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలి. 5కే రన్‌వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజల్లో, యువతలో ఆరోగ్యరక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు చేపట్టేలా శాప్ చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు.. మరణాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని నివారించాలి. కఠినంగా నిబంధనలు అమలు చేయడానికంటే ముందు... ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. హెల్మెట్ వల్ల ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రాఫిక్ నిబంధనలు తమ కోసమేననేది ప్రజలు అర్థం చేసుకునేలా అవగాహన కల్పించాలి. విద్యుత్, కేబుల్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటివి ఇకపై జరగడానికి వీల్లేదు' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## పిడుగుపాటుపై మరింత అప్రమత్తత

'పిడుగుపాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్నాం.అయినా అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నాయి. టెక్నాలజీని వినియోగిస్తున్నాం. కానీ ప్రజల్లో దానిపై అవగాహన కలిగించేలా చేయకుంటే ఏం ఉపయోగం...? ఫోన్లల్లో మెసేజీలు పెట్టడమే కాదు... క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందినీ అలెర్ట్ చేయాలి. అలాగే ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదముందని నెట్ వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలి' అని సీఎం ఆదేశించారు.సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్ 2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## సౌర విద్యుదుత్పత్తి కేంద్రంగా సీమ

(2వ పేజీ తరువాయి)

23. రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ – చిత్తూరు –రూ. 989 కోట్ల పెట్టుబడి –450 ఉద్యోగాలు.

*ఇండస్ట్రీస్, కామర్స్:* మొత్తం 8 ప్రాజెక్టుల్లో రూ. 7,251.6 కోట్ల పెట్టుబడులు, 4,977 ఉద్యోగాలు.

24. మెట్రో డెకరేటివ్ లిమిటెడ్ –నాయుడుపేట – రూ. 1,032 కోట్ల పెట్టుబడి –400 ఉద్యోగాలు.
25. ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ పెల్లెట్ ప్లాంట్ 3 –విశాఖపట్నం – రూ. 1,400 కోట్ల పెట్టుబడి –250 ఉద్యోగాలు.
26. శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ – ఎస్పీఎస్సార్ నెల్లూరు –రూ. 3,678 కోట్ల పెట్టుబడి –3,200 ఉద్యోగాలు.
27. బాల్ బెవరేజెస్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ – శ్రీసిటీ –రూ. 633 కోట్ల పెట్టుబడి –117 ఉద్యోగాలు.
28. సాన్సో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ –ఏలూరు – రూ. 80 కోట్ల పెట్టుబడి –210 ఉద్యోగాలు.
29. ఆర్‌ఎస్‌బీ ట్రాన్సిమిషన్ లిమిటెడ్ –శ్రీసిటీ – రూ. 143.99 కోట్ల పెట్టుబడి –350 ఉద్యోగాలు.
30. వెంకటేశ్వర పేపర్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ –కృష్ణా –రూ. 63.61 కోట్ల పెట్టుబడి –100 ఉద్యోగాలు.
31. అనాద్రోన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ – ఎస్పీఎస్సార్ నెల్లూరు –రూ. 221 కోట్ల పెట్టుబడి –350 ఉద్యోగాలు.

---

## వైసీపీ చర్య దుర్మార్గం

- రౌడీ మూకలతో దాడులు విష సంస్కృతికి నిదర్శనం
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై దాడిని ఖండించిన సీఎం చంద్రబాబు
- అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాపై దాడి



అమరావతి (చైతన్య రథం): హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీలు దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడిగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. సొంతగా మీడియా సంస్థలను నడుపుతూ... మీడియాను అడ్డుపెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడుతోన్న వైసీపీ... తమను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతిపై ఆరోపణలు, దూషణలు చేయడం అసంబద్ధమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయంపైకి వెళ్లడం వైసీపీ రౌడీ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులకు, దాడులకు, ఒత్తిళ్లకు భయపడకుండా పత్రికను, ఛానెల్‌ను నడుపుతున్నారన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులతో మీడియాను భయపెట్టాలనే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారంలో ఉండగా మహిళలపట్ల, సొంత కుటుంబ సభ్యులపట్ల వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధ్యక్షుడు వ్యవహరించిన తీరును మహిళా సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. రాజధానిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక దాడులు, నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

---

## నీ విష సంస్కృతిని మానుకోవా?

- నీ తప్పులకు జనం ఛీకొట్టినా మారకుంటే ఎలా?
- జగన్‌ను నిలదీసిన విద్య మంత్రి లోకేష్
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై దాడికి ఖండన

అమరావతి (చైతన్య రథం): "జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీమూకలు హైదరాబాద్‌లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం.. ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది" అని రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మీడియా సంస్థపై దాడికి దిగిన వైసీపీ దుశ్చర్యను ఖండిస్తూ.. మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "నిజాన్ని నిర్భయంగా చెప్ప గలిగే దమ్మున్న ఛానల్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. సాక్షి హైదరాబాద్ ఆఫీస్‌కు ఆంధ్రజ్యోతి ఎంత దూరమో.. ఆంధ్రజ్యోతికి సాక్షి కూడా అంతే దూరంలో ఉందన్న సంగతి విస్మరించొద్దు జగన్. మీడియా కథనాలపట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి ఇది కాదు.మీలాంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కు భయపడే రకం కాదు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ. మీకు గుర్తుండే ఉంటుంది..మీ తండ్రి ఆంధ్రజ్యోతి కార్యాలయంపైకి బుల్డోజర్లు పంపించినా.. ఏబీఎన్ ఆర్కే వెనక్కి తగ్గలేదు. మీ తండ్రి పంపిన బుల్డోజర్లే వెనక్కి వెళ్లాయి. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి. కథనం ప్రచురిస్తే ఆధారాలతో ఖండించాలి. కథనం ప్రసారం చేస్తే తప్పయితే తప్పని చెప్పగలగాలి. ఇవేవీ మీ దగ్గర లేనప్పుడు ఇలాంటి దుర్మార్గపు దాడులకు తెగబడటం అలవాటుగా మార్చుకున్నారు. ఇది తప్పు జగన్.. జనం ఛీకొట్టినా మారకపోతే ఎలా? మీ వెనక గూండాలు ఉండొచ్చు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వెనుకా ముందూ ప్రజలున్నారు" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం

## పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా

# ఏపీ అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖ

### అధునాతన ఫైర్ టెండర్ వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సహాయం చేసిన చరిత్ర ఏపీకి ఉందని గుర్తు చేశారు. అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణలో భాగంగా రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, వివిధ పరికరాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. రూ.18 కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, రూ.10 కోట్లతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, రూ.2.49 కోట్లతో 50 ఇన్ ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను కొనుగోలు చేసింది. వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం.. వాటి గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం కేంద్ర నిధులను సమర్ధంగా వినియోగించుకున్నందుకు అధికారులను అభినందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.... ప్రజల ప్రాణాలు కాపాడడానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అమరావతి రాజధానితోపాటు ఇప్పుడు ప్రధాన నగరాల్లో హై రైజ్డ్ బిల్డింగ్‌లు నిర్మాణం అవుతున్నాయని.. వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ అన్ని విధాలా ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలని సీఎం సూచించారు. అన్ని సవాళ్లను అధిగమించి... కేంద్ర పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని శాఖను బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.













## భారత అణు ప్రగతిలో

# ఇది కీలక అడుగు

**సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్య రథం): కల్పక్కంలో దేశీయంగా నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం భారత అణు కార్యక్రమంలో కీలక అడుగుగా సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం. భారతదేశ పౌర అణు ప్రస్థానానికి గొప్ప ప్రోత్సాహం. కల్పకంలో భారతదేశం స్వదేశంగా నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించింది. ఇది భారతదేశ అణు కార్యక్రమంయొక్క రెండవ దశలో కీలకమైన ముందడుగు. ఇది మూడవ దశలో మన అపారమైన థోరియం నిల్వలను వినియోగించుకోవడానికి మనల్ని మరింత చేరువచేస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దీర్ఘకాలిక ఇంధన భద్రత దిశగా మార్గాన్ని బలోపేతం చేస్తుంది. ఈ అద్భుతమైన విజయం సాధించిన మన శాస్త్రవేత్తలకు, ఇంజనీర్లకు అభినందనలు" అని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేయాలి



- **ప్రభుత్వం దృష్టిలో చిన్న పరిశ్రమ, పెద్ద పెట్టుబడులు రెండూ సమానమే**
- **పెట్టుబడులు గ్రౌండింగ్‌పై దృష్టి కేంద్రీకరించాలి**
- **ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీలను ట్రాక్ చేస్తాం**
- **20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం**

ఉండవల్లి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని, ఇప్పటివరకు ప్రజాప్రభుత్వం కల్పించిన ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేయాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో 20లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రుల ఉపసంఘం సమావేశం జరిగింది. రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చిన పరిశ్రమలు, కల్పించిన ఉద్యోగాలతోపాటు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై సమావేశంలో చర్చించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో యువతకు 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీలను ట్రాక్ చేస్తాం**

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రజా ప్రభుత్వ వాగ్దానం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రతిఒక్కరు కంకణబద్ధులై పనిచేయాలి. నైపుణ్యం పోర్టల్ మాదిరిగానే ప్రతిఒక్క ఉద్యోగాన్నీ ఆధార్/కేవైసీ లింకేజీతో ట్రాక్ చేయాలి. మా దృష్టిలో చిన్న పరిశ్రమలు, పెద్ద పెట్టుబడులు రెండూ సమానమే. ఉద్యోగాల కల్పనే మాకు ముఖ్యం. పరిశ్రమల స్థాపన, అనుమతుల విషయంలో సింగపూర్, దుబాయ్‌కంటే సులభతరంగా ఉండాలి. పరిశ్రమలకు అవసరమైన అన్ని శాఖలవారీ అనుమతులు,ఎన్వోసీలను మ్యాపింగ్ చేసి వాటి స్థితి, గడువు ట్రాకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి. పెట్టుబడులు గ్రౌండింగ్‌పై అధికారులు ప్రధానంగా దృష్టిసారించాలి. సమస్యలను గుర్తించాలి. దీనిపై ప్రతివారం సమీక్షిస్తాం. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787కంపెనీలను ట్రాక్ చేస్తాం. ఈడీబీని మరింత బలోపేతం చేస్తాం. ప్రతి శాఖ ఈడీబీ ట్రాకర్‌ను పర్యవేక్షించేందుకు సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌ను నామినేట్ చేయాలి" అని ఆదేశించారు. ఎంఎస్ఎంఈ పార్కులు, టెక్స్‌టైల్ ఇండస్ట్రీకి పవర్ బ్యాంకింగ్ అంశాలపైనా సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్‌తోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జూన్ నాటికి వెలుగొండ పనులు పూర్తి

**మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం - పనుల పరిశీలన, పురోగతిపై సమీక్ష**




మార్కాపురం (చైతన్యరథం): ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రధాన మైన వెలుగొండ ప్రాజెక్టు పనులను జూన్ నాటికి పూర్తి చేసేందు కు అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మంగళవారం ఆయన మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబులతో కలిసి కొల్లం వాగు నుంచి సొరంగం ద్వారా ప్రయాణించి పనుల పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం దోర్నాల టన్నెల్ వద్దకు చేరుకుని ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వద్ద వెలిగొండ ప్రాజెక్టు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుపై ప్రతి 10 రోజులకు ఒకసారి అడిగి తెలుసుకుంటున్న విషయాన్ని వివరించారు. 70 శాతం హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా టన్నెల్ వన్‌లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని అధికారులకు తెలిపారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన 900 కోట్ల రూపాయలను ఏప్రిల్ నుంచి జూన్ వరకు విడతల వారీగా చెల్లిస్తామని వివరించారు. వచ్చే రెండు నెలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధి కారులు ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాల న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో ప్రాజెక్టుకు సంబంధించి 1200 కోట్ల బిల్లులు చెల్లించామని వివరించారు. ఇన్ని పనులు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు చెప్పి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాయల మరాఠీని మరిపించేలా వ్యవహరించారని ఎద్దేవా చేశా రు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, వెలుగొండ ప్రాజెక్టు సీఈ కె.రమేష్, ఎస్ఈ అబు తలీం, ఈఈ కృష్ణారెడ్డి, డీఈ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణకు 'జలధార' ఉద్యమం

- **రాష్ట్ర వ్యాప్తంగా 100 రోజుల కార్యాచరణ**
- **కాలువలు, చెరువుల్లో పూడికతీతలు, మరమ్మతులు**
- **నీటి బొట్టుతో సంపద సృష్టి.. చంద్రబాబు లక్ష్యం**
- **బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
- **చాలకూరులో జలధార కార్యక్రమం ప్రారంభం**



సోమందేపల్లి/శ్రీసత్యసాయి(చైతన్యరథం): నీటితోనే సంపద సృష్టించొచ్చాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని, అందుకనే ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో జల ధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీత, మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను ఈ కార్యక్రమంలో చేపట్టనున్నారు. రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలకు రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో కలిసి 100 రోజుల ప్రణాళికలను రూపొందించారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామం సమీపంలోని చెరువులో సోమవారం ఏర్పాటు చేసిన జలధార కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నీటి సంరక్షణకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంరక్షణకు 100 రోజుల పాటు జలధార ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువ ల్లో పూడికతీతలతో పాటు మరమ్మతులు, ఇంకుడు గుంతలు తవ్వుతామన్నారు. అనంతరం చెరువు పక్కనే ఉన్న వేరు శనగ పంట భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూట మి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమిళనాడు బోట్ల ఆగడాలపై చర్యలు

- **మెరైన్ పోలీస్‌స్టేషన్లను ఆధునికీకరించాలి**
- **స్థానిక మత్స్యకారులను భాగస్వామ్యం చేయాలి**
- **రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ విజ్ఞప్తి**

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతమైన నెల్లూ రు, ఒంగోలు, బాపట్ల జిల్లాల్లో తమిళనాడు రాష్ట్రానికి చెందిన మత్స్యకారుల ఆగడాలు పెరుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. కడలూరు, కారేకల్ ప్రాంతాల నుంచి స్పీడ్ బోట్లలో వచ్చి అక్రమంగా ఆంధ్ర తీరప్రాంతంలోకి ప్రవేశిస్తూ స్థానిక మత్స్య కారులను భయభ్రాంతులకు గురిచేస్తు న్నారన్నారు. ఇటీవల నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ప్రాంతంలో అక్రమంగా సంచరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న తమిళనాడు బోట్లను స్థానిక మత్స్యకారులు నిర్బంధించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఆయన పలు సూచనలు చేశారు. తీరప్రాంత మెరైన్ పోలీస్‌స్టేషన్లను ఆధునికీకరించి పటిష్టం చేయాలి. స్థానిక మత్స్యకారులను హోంగార్డులుగా భాగస్వామ్యం చేయాలి. కోస్టల్ గార్డ్ సహకారంతో మెరైన్ పర్యవేక్షణను బలోపేతం చేయాలి. 2010లో అమల్లో ఉన్న కోస్టల్ సెక్యూరిటీ టెక్నికల్ వ్యవస్థను పునరుద్ధరించి మాజీ నేవీ సిబ్బంది, స్థానిక మత్స్యకారులను తిరిగి నియమించాలి. హైస్పీడ్ పహారా బోట్లు, కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించాలి. అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే తమిళనాడు ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలి. అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

# మానవ తప్పిదంతోనే బస్సు ప్రమాదాలు

- **10 రోజుల్లో 10 వేల వాహనాల తనిఖీ**
- **డ్రైవర్ల పర్యవేక్షణకు ఏఐ ఆధారిత కెమెరాలు**
- **రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**





అమరావతి (చైతన్యరథం): ఇటీవల జరిగిన కర్నూలు, మార్కాపురం, మారేడుమిల్లి రోడ్డు ప్రమాద ఘటనలకు మానవ తప్పిదమే కారణమని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బస్సుల్లో ప్రమాదాల నివారణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో రిజిస్టరై నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. "10 రోజుల్లో 10 వేల వాహనాలు తనిఖీ చేశాం. ప్రమాదాలు జరగ కుండా చర్యలు చేపట్టాలని ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆదేశించాం. త్వరలో బస్సు సీట్లపై ట్యాక్సేషన్ తగ్గించేలా చర్యలు తీసుకుంటాం. 300 కి.మీ.కు పైగా వెళ్లే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాలి. డ్రైవర్ల పర్యవేక్షణకు ఏఐ ఆధారిత కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమీక్షలో నిర్ణయాలు తీసుకున్నారు.

**అమరావతి ఆత్మగౌరవానికి ప్రతీక**

# రైతుల త్యాగానికి న్యాయం

**హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావ తికి చట్టపరమైన గుర్తింపు లభించడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దీనిని సాకారం చేసిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, పార్లమెంట్‌లో ఈ బిల్లును సమర్థించిన రాజకీయ పార్టీల నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా, అమరావతి కోసం ఉద్యమించి త్యాగాలు చేసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. అమరావతి కోసం ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొని మొక్కవోని దీక్షతో స్ఫూర్తిదాయకమైన పోరాటం చేసిన అమరావతి ప్రాంత ఆడపడుచులకు, వారికి అన్నివిధాలా సహక రించిన వారికి, మీడియా మిత్రులకు, ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ఆంధ్రులు సగర్వంగా మా రాజధాని అమరావతి అని చాటుకోవచ్చు. భవిష్యత్‌లో అందరి సహకారంతో, ముఖ్య మంత్రి చంద్రబాబు విజన్‌తో అద్భుత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుకుంటుందని ఆకాంక్షించారు.

# వాట్సాప్ గవర్నెన్స్, సైబర్ సెక్యూరిటీపై అవగాహన

**పాల్గొన్న ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ**

విజయవాడ (చైతన్యరథం): సిద్ధార్థ యూనివర్సిటీలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్(మనమిత్ర యాప్), సైబర్ సెక్యూరిటీ అవగాహ న సదస్సు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇటువం టి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నారా లోకేష్ వినూత్న ఆలోచనతో భారతదేశంలోనే తొలిసారిగా ప్రజల కు వాట్సాప్ ద్వారా 1000కి పైగా ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. అలాగే ముఖ్యమం త్రి చంద్రబాబు విజన్‌తో దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ మానిటరింగ్ సెంటర్‌గా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్ (ఏపీసీఎస్ఓసీ)ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ విభాగాలకు అత్యాధునిక భద్రతా సేవలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ సైబర్ సెక్యూరిటీ ఆపరేష నల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది దేశంలోనే అత్యుత్తమ సైబర్ సెక్యూరిటీ మానిటరింగ్ సెంటర్‌గా నిలిచిం దన్నారు. ఏపీటీఎస్ ప్రతి సంవత్సరం హ్యాకథాన్‌లు నిర్వహిస్తూ సైబర్ సెక్యూరిటీ రంగంలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన ఇంటర్న్‌లకు శిక్షణతో పాటు ప్రతినెలా రూ.10,000 స్టైఫండ్ అందిస్తున్నామని వెల్లడించారు. "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ సేవలతో ప్రజలు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మొబైల్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందవచ్చున్నారు. ప్రజలు 95523 00009 నంబర్‌ను తమ మొబైల్‌లో సేవ్ చేసి వాట్సాప్‌లో మెసేజ్ పంపడం ద్వారా సేవలను పొందవచ్చని వివరించారు.

# న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ

అమరావతి (చైతన్యరథం): రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరా వతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూ ర్తుల బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు. న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమ రావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు పాల్గొన్నారు.

# మే 4 వరకు కందుల కొనుగోళ్లు

***గడువు పొడిగింపుతో రైతులకు మేలు: వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు***

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కందుల కొనుగోలు గడువు మే 4 వరకు పొడిగించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి కందులు (రెడ్ గ్రామ్/తూర్) కొనుగోలు గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని తెలిపారు. రాష్ట్రంలో ధర మద్దతు పథకం (PSS) కింద కొనుగోలు కొనసాగుతుందని మంత్రి తెలిపారు. కొనుగోలు గడువును పొడిగించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తిని పరిశీలించిన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ, మే 4 వరకు పొడిగింపునకు ఆమోదం తెలిపింద న్నారు. రైతులు తమ పంటను నష్టపోకుండా విక్రయించుకునేలా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యత. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందేలా ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రభు త్వం వెంటనే స్పందిస్తోంది. పంటల కొనుగోలు, గిట్టుబాటు ధర, మార్కెటింగ్ వంటి అన్ని అంశాల్లో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు కొనసాగిసామని స్పష్టం చేశారు.



# టీడీపీలోకి గిరిజన కుటుంబాలు

**ఆహ్వానించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



అరకు(చైతన్యరథం): మెంటాడ మండలం పిట్టాడ పంచాయతీ వాణిజ గిరిజన గ్రామం పరిధిలోని 50 గిరిజన కుటుంబాలు టీడీపీలో చేరారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వారికి కండువా లు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించేందుకు కట్టుబడి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్ బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే మా లక్ష్యం. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని ప్రజలు గట్టి నమ్మకంతో టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు.

# కంటి చూపు సరిగా లేని వారికి కళ్లద్దాలు

**- పంపిణీ చేసిన మంత్రి బాలవీరాంజనేయస్వామి**

**- టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



పెనుగ్రంచిపోలు(చైతన్యరథం): పెనుగ్రంచిపోలు మండలం లింగగూడెంలో కంటి చూపు సరిగా లేని 130 మందికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మంగళవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. జయప్రద ఫౌండేషన్ చైర్మన్ టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో ఉచితంగా మంత్రి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడు తూ అన్న ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో టీడీ జనార్దన్ సొంత ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేయడం అభి నందనీయం. జయప్రద ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచితంగా మెడికల్ క్యాంపులు, కంటి చూపు సరిగా లేని వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందిస్తున్నారు. మహిళల్లో కాన్సర్‌ని గుర్తించేందుకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తు న్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్ర మాలు చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.

# 104 వైద్యసేవల మెరుగుకు శిక్షణ

**- 108 మందికి రెండురోజుల పాటు అవగాహన**

**- మరింత సమర్థవంతంగా సేవలే లక్ష్యం**




అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ కార్యద ర్శి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మొబైల్ మెడికల్ యూనిట్స్ (ఎంఎంయూ) ద్వారా ప్రజలకు అందుతున్న వైద్యసేవల నాణ్యత ను మరింత మెరుగుపరచడానికి కీలక చర్యలు చేపట్టబడుతు న్నాయి. రాష్ట్రంలో '104 సేవలు' ద్వారా గ్రామీణ, దూర ప్రాంతా ల ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్న నేపథ్యంలో ఈ శిక్షణ కార్యక్రమా లు సేవల సమర్థతను మరింత పెంచేందుకు కీలకంగా మారను న్నాయి. ఈ క్రమంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి ఎంఎంయూకు మందులు, శస్త్రచికిత్స సామగ్రి సరఫరా ప్రక్రియలో పారదర్శకత, సమర్థతను పెంచడానికి ఈ ఔషధి పోర్టల్‌లో ఖర్చుల వివరాలను నమోదు చేయడం తప్పనిసరి చేయబడింది. దీని ద్వారా ఔషధాల వినియోగం, నిల్వలు మరియు పంపిణీపై సమగ్ర పర్యవేక్షణ సాధ్యమ వుతుంది. ఈ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 904 మొబైల్ మెడికల్ యూనిట్స్‌కు లాగిన్ ఐడీలు సృష్టించబడినవి. ఈ లాగిన్‌ల ద్వారా ప్రతి యూనిట్ తమ ఖర్చుల వివరాలను సమయానికి నమోదు చేయగలదు. ఈ నేపథ్యంలో, సంబంధిత సిబ్బందికి 6,7 తేదీలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం 108మంది అధికారులు (రీజినల్ మేనేజర్లు, జిల్లా మేనేజర్లు, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్) శిక్షణ పొందారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ ఐడీసీ)కి చెందిన ఐటీ మేనేజర్ పసుపులేటి అశ్విని నిర్వహించారు. ఈ ఔషధి పోర్టల్ వినియోగం, డేటా ఎంట్రీ విధానం, ఖర్చుల నమోదులో పాటించాల్సిన ప్రమాణాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన సిబ్బంది ఇప్పుడు మాస్టర్ ట్రైనర్స్‌గా వ్యవహరించి 104 మొబైల్ మెడికల్ యూనిట్స్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ అందించనున్నారు. దీని ద్వారా వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మొత్తం శిక్షణ కార్యక్ర మం ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ పర్యవేక్ష ణలో జరిగింది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలతో మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా గ్రామీణ, దూర ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు మరింత పారదర్శ కంగా, సమర్థవం తంగా మారనున్నాయని అధికారులు తెలిపారు.

# మీడియాపై దాడి అప్రజాస్వామికం

**- ప్రశ్నించే వారి గొంతు నొక్కడం హేయం**

**- ఏబీఎన్‌పై దాడిని ఖండించిన పవన్‌కళ్యాణ్, మంత్రులు**



అమరావతి (చైతన్యరథం): హైదరాబాద్‌లోని ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీకి సంబంధించిన వ్యక్తులు దాడికి ప్రయత్నించ డాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఒక ప్రకటనలో ఖండించారు. వైసీపీ చర్యలపై ఏబీఎన్- ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ చేసిన విశ్లేషణను జీర్ణించు కోలేని వైసీపీ నాయకులు దాడులకు దిగడం అప్రజాస్వామికం. ఆ వ్యాఖ్యలు నచ్చకపోతే ప్రజాస్వామ్య రీతిలో సమాధానం ఇవ్వాలి. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడూ కూడా టీడీపీ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించింది. ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్య వాదులు, పత్రిక స్వేచ్ఛను ఆకాంక్షించే వారు ఖండించాలని కోరారు.

**ప్రజాస్వామ్యంపై దాడి: మంత్రి కొలుసు**

జగన్‌రెడ్డికి, తన వైసీపీ గూండా గ్యాంగ్‌కి ప్రజాస్వామ్యం అంటే చులకన భావం. మీడియా అంటే విద్వేషభావం. దుర్మార్గా లను, కుట్రలను బట్టబయలు చేస్తున్నందునే దాడులు చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా 4వ స్తంభం అన్న ఇంగిత జ్ఞానం కూడా జగన్‌కి లేదు. ప్రజాస్వామ్యంపై దాడులకు పాల్పడే సైకోల కు సంకెళ్లు, సెంట్రల్ జైళ్లే సరైన ట్రీట్‌మెంట్. ప్రజాస్వామ్యానికి మనం ఏమి ఇస్తామో..అది కూడా అలాగే తిరిగి ఇస్తుంది.. ఏబీఎన్‌పై వైసీపీ మూకల దాడులను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. జగన్ తెచ్చిన మావిగన్ చేతిలోనే జగన్ రాజకీయ భవిష్యత్తు బలికావడం ఖాయమని పేర్కొన్నారు.

**వైసీపీ దాడులు గర్హనీయం: అనగాని సత్యప్రసాద్**

దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అబద్దాలు వైసీపీ నేతల డీఎన్ఏగా మారింది. ప్రశ్నించే మీడియా గొంతు నొక్కేందుకే వైసీపీ దాడులకు పాల్పడుతోంది. మావిగన్‌తో నవ్వుల పాలైన వైసీపీ దాడుల రూపంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది.

**మీడియాపై దాడి ప్రజాస్వామ్యమా? బీసీ జనార్దన్‌రెడ్డి**

ప్రతిపక్ష నేత వైఖరిని ప్రశ్నిస్తే.. దాడులకు పాల్పడతారా? పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వైసీపీ నేతలు వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య. సొంతంగా ఒక మీడియా సంస్థను నడుపుతున్న జగన్‌రెడ్డి.. సాటి మీడియా సంస్థపై దాడికి పురి గొల్పడం దురదృష్టకరం. ఇటువంటి దాడులను ప్రజాస్వామ్య వాదులు ఎంతమాత్రం హర్షించరు. గతంలో సైతం మీడియా సంస్థలపై ఆంక్షలు, వేధింపులు పాల్పడినా వైసీపీ నైజంలో నేటికి మార్పు రాకపోవడం గర్హనీయం.

**పెట్రేగిపోతున్న వైసీపీ బ్యాచ్: సవిత**

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదించడం, ఆ వెంటనే రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో జగన్, ఆయన పార్టీ నేతలు సహించలేకపోతున్నారు. మావిగన్ అంటూ అమరావతిపై మరోసారి విషం కక్కారు. అమరావతిపై కుట్రలు పన్నడం తప్పు అని చెప్పడంతో మీడియా సంస్థలు, ప్రజ ల పైనా దాడులకు దిగుతున్నారు. ప్రజాభీష్టానికి అనుగుణంగా వ్యవహరించాల్సింది పోయి, జగన్, ఆయన అనుచరులు చేస్తున్న దౌర్జన్యాలను, దాడులను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**లోపాలను ఎత్తి చూపితే ఉలుకెందుకో: సోమిరెడ్డి**

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. అంబటి రాంబాబు, కాకాణి వాడే ఘోరమైన భాష కంటే దారుణంగా రాధాకృష్ణ వ్యాఖ్యానించలేదే. అభ్యంతరం ఉంటే ఖండన ఇచ్చుకోండి.. దాడులకు తెగబడుతారా. వైసీపీ నేతల తీరు చాలా అభ్యంతకరంగా ఉంది..పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

**మీడియా సంస్థలపై దాడి సిగ్గుమాలిన చర్య : ఆనం**

వైసీపీ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా ఏబీఎన్ కార్యాలయంపై దాడికి యత్నించడం దారుణం. ప్రశ్నించే గొంతును అణచివేయ డం వైసీపీ సంస్కృతి. ఆందోళన ముసుగులో దాడులు చేసి భయపెట్టాలని చూడడం ప్రజాస్వామ్యానికి ముప్పు. అమరావతి అంశంపై ప్రజలకు నిజాలు చెబుతున్న మీడియాను టార్గెట్ చేయడం దారుణం. "మావిగన్" పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఖండిస్తున్నాం.

**వైసీపీ విష సంస్కృతికి నిదర్శనం: అచ్చెన్నాయుడు**

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నాన్ని ఖండించిన మంత్రి అచ్చెన్నాయుడు ఖండించారు. మీడియా స్వేచ్ఛపై దాడి చేయడం వైసీపీ విష సంస్కృతికి నిదర్శనం. అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాపై దాడులు చేస్తున్నారు. వైసీపీ రౌడీ రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారు. బెదిరింపులు, దాడులతో మీడియాను భయపెట్టే రోజులు పోయాయి ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది.

# అమరావతిలో ఎన్ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయం

**- కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్**

**- మత్స్యరంగానికి విస్తృత ప్రయోజనాలు: మంత్రి అచ్చెన్న వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): అమరావతిలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్ఎఫ్‌డీబీ) ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయబట్టే ఎన్ఎఫ్‌డీబీ ఏర్పాటు కు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో ప్రముఖ ఆక్వాకల్చర్ రాష్ట్రంగా ఉండటంతో అమరావతి లో పూర్తిస్థాయి ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన భూమి, ప్రాథమిక మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లేఖ ద్వారా తెలియజేశారని మంత్రి వెల్లడించారు. దేశంలో ఆక్వాకల్చర్ రంగంలో అగ్రగామి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌కు ఇది కీలక ముందడుగు అని, రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారనుందని తెలిపారు. మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, ఫీడ్ మేనేజ్‌మెంట్, వ్యాధి నియంత్రణపై శిక్షణలు స్థానికంగా అందుబాటులోకి రానున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఆర్థిక సహా యం వేగవంతంగా చేరేలా సహకరిస్తుంది. ప్రాసెసింగ్, నిల్వ, రవాణా, ఎగుమతుల రంగాల్లో సాంకేతిక మద్దతు లభించడం ద్వారా మత్స్య ఉత్పత్తుల నాణ్యత మెరుగుపడుతుంది. మార్కెటింగ్ అవకాశాలు విస్తరించడంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, యువతకు కొత్త ఉపాధి మార్గాలు అందుబా టులోకి వస్తాయని తెలిపారు.

# జల సంరక్షణకు ఉద్యమంగా పనిచేద్దాం

- **జల్‌జీవన్ మిషన్ 2.0లో ప్రాధాన్యం**
- **ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి**
- **100 రోజుల స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం**
- **వర్క్‌షాప్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్**



విజయవాడ (చైతన్యరథం): 'జలమే జీవం... జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతిఒక్కరిలో రావాలి.. సాధారణ ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యల నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సము ద్రంలో కలుస్తున్న నీటిని కాపాడుకునే వరకు ఈ చైతన్యం అందరి లో వెల్లివిరియాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ ఆకాంక్షించా రు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై ఒకరోజు వర్క్‌షాప్ కానూరు ఏపీఎస్ఐఆర్డీ భవన్‌లో మంగళవారం ఉద యం మొదలైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ "నీరు ఎక్కడుం టే అక్కడ అభివృద్ధి బాగుంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. రాష్ట్ర ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ చర్యలు, వృథా అయ్యే నీటిని కాపాడుకునే చర్యలను వేగవంతం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మనం భరోసానిచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి శిఖర గ్రామాల్లో వేసవిలో నీటి సమస్యను తీర్చేందుకు వాటర్ షెడ్ల పునరుద్ధరణకు ప్రణాళికలు రూపొందిస్తు న్నాం. సాంకేతికను ఎప్పటికప్పుడు వినియోగించుకుని నీటి కొరత తీర్చేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం. ముఖ్యంగా నీటి సంరక్షణ చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి తగినంత తాగునీరు అందించాలనే బృహత్ సంకల్పంతో జల్‌జీవన్ మిషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన ప్రధాని మోదీ ఆశయానికి అనుగుణంగా ముందుకువెళదాం. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకంలో నీటి పొదుపు చర్యలు తీసుకుంటాం. జల్ జీవన్ మిషన్ 2.0 కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అవగాహన తీసుకురావడం ప్రధానమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "100 రోజుల నీటి వినియోగ డ్రైవ్" అనే కార్యక్రమాన్ని ఈ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు చేపట్టింది. దీనిలో ప్రజల్లో చైతన్యం కలిగించి భూగర్భ జలాల పెంపుదల, నీటి వృథాను అడ్డుకోవ డం, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలను తీసుకుందని తెలిపారు. ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య, ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యా లరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ పేరుతో భూకబ్జాకు యత్నం

- **వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**
- **వైసీపీ నాయకుల దౌర్జన్యం.. భూమి అమ్మనన్నందుకు కక్షతో పంటను నాశనం చేశారు**
- **గత ప్రభుత్వ హయాంలో రాజకీయ అండతో రూ.29.50 లక్షలు స్వాహా... రిజిస్ట్రేషన్ చేయమంటే బెదిరింపులు**
- **అర్జీలు స్వీకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఏపీ కొప్పులవెలమ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్**
- **సమస్యల పరిష్కారానికి నేతల కృషి**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం జాలంపల్లికి చెందిన లోవరాజు అర్జీ... నేను 2019 నుంచి టీడీపీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించాను. అది భరించలేని అప్పటి అధికార వైసీపీ నాయకులు, నన్ను, నా కుటుంబ సభ్యులను మానసిక ఆందోళనకు గురిచేశారు. మాకు వారసత్వంగా వస్తున్న సర్వే నెం.174-1(బి)-32లోని సుమారు రెండెకరాల మామిడి తోటను అక్రమంగా లాక్కోవాలని చూశారు. అప్పట్లో జగనన్న కాలనీ పేరుతో మా భూమిని లాక్కోవడానికి నాటి రెవెన్యూ అధికారులు నోటీసులు పంపారు. అంతేగాక అధికార పార్టీలో చేరితే వేధింపులు ఉండవని, భూమి జోలికి రామని మాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. కానీ లొంగకుండా న్యాయ పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాను. నోటీసులపై మాడుగుల జూనియర్ సివిల్ కోర్టును ఆశ్రయించాను. కోర్టులో కేసు పెండింగులో ఉన్నప్పటికీ రికార్డులపరంగా నాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం విన్నమాల గ్రామానికి చెందిన శేఖర్ అర్జీ... నాకు సర్వే నెం.85లో 1.77 ఎకరాల భూమి ఉంది. మా గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆమవరపు మురళి, ఆమవరపు సత్యం నా భూమిని వారికి అమ్మాలని ఒత్తిడి చేశారు. నేను అందుకు నిరాకరించడంతో కక్ష పెంచుకుని నా పంట పొలాన్ని ట్రాక్టరుతో తొక్కించి పూర్తిగా నాశనం చేశారు. ఈ అన్యాయంపై నాయుడుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. వారిపై కేసు కూడా నమోదైంది. కానీ ఇంతవరకు సరైన విచారణ జరగలేదు. న్యాయం అందలేదు. సదరు వ్యక్తులు నా కుటుంబాన్ని ఇప్పటికీ మానసికంగా వేధిస్తూ భయపెడుతున్నారు.



పల్నాడు జిల్లా మాచవరం మండలం మోర్జంపాడుకు చెందిన అంజనీకుమార్ వినతి... మారిశెట్టి రామసైదులు అనే వ్యక్తి వద్ద 1.65 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు నా తండ్రి కాకునూరి గోవిందయ్య అగ్రిమెంట్ చేసుకున్నాడు. ఒప్పందం ప్రకారం పలు వాయిదాల్లో అతడికి డబ్బులు చెల్లించాడు. 2018 వరకు మొత్తం రూ.29.50 లక్షలు అందజేశాడు. ఈ చెల్లింపులన్నీ అగ్రిమెంట్‌పై రాసి ఉన్నాయి. డబ్బులన్నీ తీసుకున్న రామసైదులు భూమిని నా తండ్రి పేరిట రిజిస్ట్రేషన్ చేయడంలో కాలయాపన చేస్తూ వచ్చాడు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఆయన రాజకీయ పలుకుబడిని చూసుకుని మాట మార్చాడు. 'నేను నీకు ఏమీ ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకో' అంటూ భయపెడుతున్నారు. మా కష్టార్జితాన్ని తిరిగి ఇవ్వకుండా భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా నిలువునా ముంచుతున్నారు.

గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరుకు చెందిన బాలనాగమ్మ అభ్యర్థన... నాకు ఒక సెంటు స్థలంలో చిన్న ఇల్లు ఉంది. నా మనవడి భార్య నన్ను ఆ ఇల్లు ఖాళీ చేయాలని వేధిస్తోంది. బంధువులను తీసుకొచ్చి కొట్టిస్తోంది. ఆ ఇంటిపై నాకు హక్కు లేదని, తనకు మాత్రమే ఉందని చెప్తూ పోలీసుల దగ్గరకు వెళ్లి నాపై కేసులు పెట్టిస్తోంది. ఇంటికి తాళాలు వేసి నన్ను భయభ్రాంతులకు గురిచేస్తోంది.

నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురానికి చెందిన బొంతల దాసు వినతి... 2022లో కర్నూలులోని ప్రముఖ ఫైనాన్స్ లిమిటెడ్‌లో రూ.20లక్షల లోన్ తీసుకున్నాను. దీనికోసం నాకున్న 25 సెంట్ల స్థలాన్ని మార్ట్‌గేజ్ చేశాను. ఇప్పటివరకు సుమారు రూ.16,11,467 ఫోన్‌పే రూపంలో కట్టాను. లోన్ చెల్లించడానికి నాకు 2027 ఫిబ్రవరి దాకా గడువు ఉంది. అయితే వ్యాపారంలో నష్టాలు రావడంతో కొన్ని వాయిదాలు సకాలంలో చెల్లించలేకపోయాను. ఈ విషయాన్ని కంపెనీ వారికి వివరించి, గడువులోపు మొత్తం చెల్లిస్తానని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వినలేదు. పైగా 8977918517 నెంబరు నుంచి ప్రతిరోజూ ఫోన్ చేసి నన్ను, నా కుటుంబాన్ని దూషిస్తున్నారు. 'లోన్ కట్టలేని వాడివి ఎందుకు తీసుకున్నావు?' అంటూ అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారు. ఆస్తిని వేలం వేస్తామని బెదిరిస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు.

చిత్తూరు జిల్లా నగిరి మండలం దామరపాకం గ్రామానికి చెందిన ఈఎస్ నారాయణశెట్టి అర్జీ... మా గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెం.169-12లో 1.31 ఎకరాల భూమి ఉంది. ఇందులో మా కుటుంబ సభ్యులైన ఈ. సుబ్రమణ్యం శెట్టికి 0.515 సెంట్లు, మా అత్తగారైన భాషమ్మకు 0.285 సెంట్లు వాటాగా వచ్చాయి. నా తండ్రి గణపతిశెట్టి పేరు మీద దస్తావేజులో 0.51 సెంట్లు అని స్పష్టంగా రాసి ఉంది. కానీ కొందరు వ్యక్తులు అందులో 0.240 సెంట్లు భూమిని ఆక్రమించు కుని ఉంటున్నారు. నాకు దక్కాల్సిన భూమి దక్కకుండా పోతోంది.

ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వెంకటరత్నం వినతి... పొనసానపల్లిలో సర్వే నెం.155 లో నాకు 10 ఎకరాల 3 సెంట్ల భూమి ఉంది. రీ సర్వే తర్వాత సర్వే ఇన్‌స్పెక్టర్ నాకు ఇచ్చిన పత్రాల ప్రకారం 10 ఎకరాల 8 సెంట్లు ఉన్నట్టు ధ్రువీకరించారు. కానీ ఆన్‌లైన్‌లో 9 ఎకరాల 91 సెంట్లు మాత్రమే నమోదు చేశారు. అంటే సుమారు 12 సెంట్ల భూమి తక్కువగా చూపిస్తున్నారు. దీనిపై అధికారులకు అర్జీ పెట్టుకోగా గ్రామ సర్వేయర్ వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నా భూమికి ఉత్తరం వైపున ఉన్న చలసాని శ్రీనివాసరావు భూమి విషయంలో వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించారు. ఆయనకు ఆన్‌లైన్‌లో 75 సెంట్లు భూమి అదనంగా ఎక్కించడం వల్ల తన భూమి విస్తీర్ణం తగ్గినట్లు అర్థమవుతోంది. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

మార్కాపురం జిల్లా హనుమంతుడిపాడు మండలం ఆవులవారిపల్లి గ్రామానికి చెందిన నాగేంద్రరావు అభ్యర్థన... నా తండ్రి రామినేని నరసయ్య పేరిట 2802-1976న ప్రభుత్వం డి-నమూనా పట్టా మంజూరు చేసింది. సర్వే నెం.249/1లో 1.08 ఎకరాలు, 269/1లో 56 సెంట్లు (మొత్తం 1.64 ఎకరాలు) భూమిని నా తండ్రి బతికున్నంత కాలం సాగు చేసుకున్నాం. ఆయన చనిపోయిన తర్వాత ఆ భూమిని వేరే వ్యక్తులు అక్రమ మార్గంలో కాజేశారు. వెంగపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు (పెద్ద గురుస్వామి, చిన్న గురుస్వామి రెవెన్యూ రికార్డులను (అడంగల్, 1-బి) వారి పేరిట మార్పించు కుని, అసైన్‌మెంట్ భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మా దగ్గర ఒరిజినల్ పట్టా పత్రాలు, పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ వారు దొంగ రికార్డులతో ఆ భూమిని సెటిల్‌మెంట్ చేసుకున్నారు. దీనిపై తాము 2010 నుంచీ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగట్లేదు. పై వాటితో పాటు పలువురు పింఛను, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా... మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# శాశ్వత రాజధానిగా అమరావతి అజరామరం

**- ఎమ్మెల్యే గౌతు శిరీష**


మంగళగిరి (చైతన్యరథం): హైదరాబాద్‌లోని ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ మాజీ మంత్రులు, నాయకులు చేసిన దాడిని ఒక ఎమ్మెల్యేగానే కాకుండా, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న వ్యక్తిగా తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఆంధ్రజ్యోతిపై జరిగిన ఈ దాడి కేవలం ఒక పత్రికా సంస్థపై జరిగిన దాడి కాదు.. పత్రికా స్వేచ్ఛపై, భావ ప్రకటన స్వేచ్ఛపై, ఈ దేశ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ‘వాస్తవాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకొచ్చే మీడియా సంస్థలపై దాడులు చేయడం వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. గత 18 ఏళ్లుగా సాక్షి మీడియాలో వాస్తవాలకు పాతర వేస్తూ అబద్ధాలను నిజాలుగా.. నిజాలను అబద్ధాలుగా వక్రీకరిస్తున్నారు. అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడమే జగన్మోహన్ రెడ్డి నైజం. నిజాలను ప్రజలకు చేరవేస్తున్న సంస్థలను సహించలేకే భౌతిక దాడులకు తెగబడుతున్నారు. గత ఐదేళ్లుగా సాక్షి పత్రిక, చానల్ ద్వారా వైసీపీ నేతలు టీడీపీ నాయకులపై, ముఖ్యంగా మాలాంటి మహిళా నాయకురాళ్లపై రాయించిన రాతలు అత్యంత హేయం. కనీసం కుటుంబ సభ్యులతో కలిసి చదవలేని నీచపు రాతలు రాసి, రాయించిన మీ సాక్షి పత్రికను మేము ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా నిలిచి ప్రజలకు అండగా ఉండాల్సిన మీడియా పట్ల మీ ప్రవర్తన వైసీపీ దిగజారుడు తనానికి నిదర్శనం’ అన్నారు.

**ప్రజలు తిరస్కరించినా సిగ్గులేదు...**

‘గత ఐదేళ్ల పాలనలో నిజాలు రాసే సంస్థలను ఎలా అణచివేశారో రాష్ట్ర ప్రజలందరూ చూశారు. అసెంబ్లీలో ఏం జరుగుతోందో ప్రజలకు తెలియకుండా అడ్డుకుని కేవలం తమకు అనుకూలమైన నాలుగు చానళ్లను మాత్రమే లోపలికి అనుమతించారు. ఈనాడు, ఏబీఎన్, టీవీ5 వంటి ప్రధాన చానళ్లను బ్యాన్ చేసి కనీసం ఫైబర్ గ్రిడ్ ద్వారా కూడా ప్రజలకు చేరకుండా అణగదొక్కారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నిజాలు తెలియకూడదు... తాము చెప్పే అబద్ధాలే నిజాలని నమ్మాలనే కుట్రతో మీరు వ్యవహరించారు. మీ అరాచకాలను భరించలేకే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టారు. అయినా సరే సిగ్గులేకుండా “తాన అంటే తందానా” అనే కొంతమంది నాయకులతో దాడులు చేయించడం అత్యంత దారుణం. ఇప్పటికైనా ఈ దౌర్జన్యాలు మానుకోకపోతే ప్రజలే మీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారు. మీడియా సంస్థలపై దాడులను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నాను.

**ఇంకా అహంకారం తగ్గలేదు...**

అమరావతికి చట్టబద్ధత లభించి రాష్ట్రం మొత్తం పండుగ చేసుకుంటుంటే.. అది భరించలేని వైసీపీ నేతలు ‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’ కార్యాలయంపై దాడి చేయడం అత్యంత దుర్మార్గం. అధికారం పోయినా వారి అహంకారం, అరాచక బుద్ధులు మారలేదని ఈ దాడి నిరూపిస్తోంది. రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ అయిన అమరావతిపై గత ఐదేళ్లుగా జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతూనే ఉన్నారు. ఇప్పుడు చట్టబద్ధంగా రాజధాని పనులు పరుగులు పెడుతుంటే ఆ నిజాన్ని జీర్ణించుకోలేక మీడియా సంస్థల ఆస్తులపై



దాడులకు తెగబడుతున్నారు. వాస్తవాలను నిర్భయంగా రాస్తున్నారనే ఒకే ఒక్క కారణంతో పత్రికా స్వేచ్ఛ గొంతు నొక్కాలని చూడటం వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ఠ. వైసీపీ సంస్కృతి అంటేనే దాడులు, దౌర్జన్యాలు. గత ఐదేళ్ల అరాచక పాలనలో ‘జై జగన్’ అనలేదని చంద్రయ్య పీక కోసి చంపిన ఉదంతాన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. ఈరోజు మీడియాపై జరుగుతున్న దాడి రేపు సామాన్య ప్రజల మీదకు కూడా మళ్లుతుంది. ప్రజలపై దాడి చేయడం, అరాచకాలు సృష్టించడం జగన్మోహన్ రెడ్డి అండ్ కో డీఎన్ఏలోనే ఉంది. అధికారం ఉన్నా లేకపోయినా వారు మారరని ఈ సంఘటనలు చెప్తున్నాయి.

**రాష్ట్ర నాశనానికి కంకణం కట్టుకున్నారు...**

ఒక తెలుగువాడిగా ఉండి రాష్ట్ర రాజధానిపై జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్న “మావిగన్” వంటి బుర్రతక్కువ మాటలు వింటుంటే అసహ్యం వేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరూ ఈ మాటలు విని నవ్వుకుంటున్నారు. అసలు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఐదేళ్లు చేసిన వ్యక్తికి రాజధాని అంటే కనీస అవగాహన లేకపోవడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. ఆయన స్థాయికి తగని మాటలు మాట్లాడు తుంటే, “తాన అంటే తందానా” అనే నాయకులు ఉండటం మరీ విచారకరం. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. సిద్ధాంతాలు ఏవైనా అభివృద్ధి అనేది అందరికీ చెందాలి. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు అమరావతిని సమర్థిస్తుంటే, కేవలం జగన్మోహన్ రెడ్డి మాత్రమే తన ఉక్రోషంతో, కుట్రలతో రాష్ట్ర నాశనానికి కంకణం కట్టుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి ఓకే చెప్పి, అధికారంలోకి వచ్చాక దాన్ని శ్మశానంగా మార్చిన పాపం జగన్ రెడ్డిదే. నిజాలు చెప్పే హక్కుపై జరుగుతున్న ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులందరూ ఎండగట్టాలి. మీడియాపై దాడులు చేసి భయపెట్టాలనుకోవడం మీ భ్రమ. జగన్మోహన్ రెడ్డి తన కుట్రలు ఆపకపోతే, ప్రజలు ఇప్పటికే మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేశారు.. రేపు ఆ 11 మందిని కూడా రోడ్డు మీద తిరగనివ్వకుండా బుద్ధి చెప్తారు.

**మహిళల గురించి మాట్లాడే అర్హత లేదు**

‘మహిళల గౌరవం గురించి, సంస్కారం గురించి మాట్లాడే కనీస అర్హత సాక్షి మీడియాకు గానీ, వైసీపీ నాయకులకు గానీ లేదు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ సోషల్ మీడియా వేదికగా మహిళా నాయకురాళ్లపై చేసిన దాడి అక్షరాలా ‘చీకటి అధ్యాయం’. భారతిరెడ్డి సెక్రటరీ పర్యవేక్షణలో నడిచిన వైసీపీ సోషల్ మీడియా, మాలాంటి మహిళా నాయకురాళ్లపై ఎంత నీచంగా ప్రవర్తించిందో రాష్ట్రం మొత్తం చూసింది. నేను, నా పిల్లలు, నా కుటుంబ సభ్యులు తలదించుకునేలా.. మానసికంగా కుంగిపోయేలా అత్యంత అశ్లీలమైన పోస్టులు పెట్టించారు. అసభ్య పదజాలంతో దూషించారు. అప్పుడు ఎక్కడికి పోయింది మీ మహిళా గౌరవం? మొత్తం ఆంధ్ర రాష్ట్రం తల్లిగా భావించే మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై మీరు అసెంబ్లీ సాక్షిగా, సాక్షి పత్రిక ద్వారా రాయించిన రాతలు చూశాక.. అసలు మీ పార్టీలో ఉన్నవారు మనుషులేనా అనిపిస్తోంది. సాక్షాత్తూ జగన్మోహన్ రెడ్డి తన సొంత తల్లిని, చెల్లిని కూడా వదలకుండా తన పత్రికలో తప్పుడు వార్తలు రాయిస్తున్నాడు. అంటే పదవి కోసం మీరు ఎంతకైనా దిగజారుతారని స్పష్టమవుతోంది. ఈరోజు రాష్ట్రంలో చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే మీ సాక్షి పత్రిక, ఛానల్ ఇంకా నడుస్తున్నాయి. 18 ఏళ్లుగా మీరు రాస్తున్న అబద్ధాలకు ప్రజలు తిరగబడితే మీ పరిస్థితి ఏంటో ఊహించుకోండి. చంద్రబాబు నాయుడు ఒక్క మాట అంటే చాలు.. మీరు చేసే అరాచకాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. కానీ మేము చట్టాన్ని గౌరవించే వ్యక్తులం, మీలాంటి సంస్కారహీనులం కాదు. అధికారం పోయినా ఇంకా ఆ మత్తులో ఉండి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. సోషల్ మీడియాలో మీరు పెట్టించిన పోస్టులు ఇంకా సాక్ష్యాలుగా ఉన్నాయి. అవి బయటకు తీసి చూపిస్తే మీ నాయకులు తలలు ఎక్కడ పెట్టుకుంటారో ఆలోచించుకోండి. మహిళల గురించి మాట్లాడే ముందు మీ గతాన్ని ఒక్కసారి చూసుకోండి. అరాచకాలకు స్వస్తి పలకకపోతే ప్రజలు మిమ్మల్ని రాజకీయంగా సమాధి చేయడం ఖాయం.

**రాజధానుల పేరుతో డ్రామా**

ఒక బిడ్డకు జన్మనివ్వడానికి తల్లి 9 నెలలు ఎంత కష్టపడుతుందో.. నవ్యాంధ్ర రాజధాని అమరావతిని నిర్మించడానికి చంద్రబాబూ అంతే తపన పడ్డారు. ఈరోజు అమరావతికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. 2014లో విభజన తర్వాత హైదరాబాద్‌ను పదేళ్లు వాడుకునే అవకాశం ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసం “మన గడ్డ మీద నుంచే పరిపాలన చేస్తాను” అని మొండి పట్టుదలతో చంద్రబాబు అమరావతికి వచ్చారు. కనీస సౌకర్యాలు లేకపోయినా బస్సులోనే పాలన సాగించారు. అందరి ఆమోదంతో ఒక కమిటీ వేసి రాష్ట్రం నలుమూలల నుంచి అభిప్రాయాలు సేకరించి అమరావతిని నిర్ణయించారు. చంద్రబాబుపై నమ్మకంతో 30వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. ప్రధాని మోదీ తో శంకుస్థాపన చేయించి, పవిత్ర జలాలు, మట్టితో అమరావతిని ఒక దేవాలయంగా భావించి నిర్మించారు. 2019లో అధికారం లోకి వచ్చిన జగన్ రెడ్డి అమరావతి నాశనం చేయడానికి ఎన్ని కుట్రలు చేశారో రాష్ట్రం మొత్తం చూసింది. అమరావతి నా జన్మస్థలం అని ఎన్నికల ముందు నమ్మించి, గెలిచాక మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడారు. ఐదేళ్లలో కనీసం ఒక్క ఇటుక ముక్క పెట్టలేదు కానీ, తన “పట్టపు రాణి” కోసం రుషికొండను బోడి చేసి వందల కోట్లతో ఒక విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారు. అమరావతి రైతులను, మహిళలను రోడ్ల మీదకు లాగి, బాలింతల కడుపుపై తన్నించిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది. అసెంబ్లీ, సచివాలయం చంద్రబాబు కడితే.. సిగ్గు లేకుండా అందులోనే కూర్చుని అమరావతిని తిట్టారు. 2024లో మళ్లీ ప్రజలు చంద్రబాబుకు పట్టంకట్టారు. నమ్మిన రైతుల కోసం, ప్రజల కోసం 12 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ఈరోజు అమరావతికి చట్టబద్ధత సాధించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌గా కేంద్రంలోని బీజేపీ పెద్దలను ఒప్పించి అటు లోక్‌సభలో, ఇటు రాజ్యసభలో వైసీపీ తప్ప అన్ని పార్టీల మద్దతు సాధించారు. భవిష్యత్తులో జగన్ రెడ్డి లాంటి ఏ ఒక్క నాయకుడు వచ్చినా రాజధానిని కదపకుండా రాష్ట్రపతి ఆమోదంతో చట్టబద్ధత కల్పించారు.

ఇది అమరావతి రైతుల విజయం. చంద్రబాబు నిజాయితీకి దక్కిన ఫలితం. అమరావతి ఇక కేవలం ఒక నగరం కాదు, అది ఆంధ్రుల భవిష్యత్తు. అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులు చేస్తున్న వైసీపీ నేతలకు అమరావతి ప్రగతే గట్టి సమాధానం చెబు తుంది. రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత రావడంతో రాష్ట్రం మొత్తం పండుగ చేసుకుంటుంటే ఆ నిజాన్ని భరించలేక జగన్మోహన్ రెడ్డి తన మార్కు ‘డైవర్షన్’ రాజకీయాలకు తెరలేపారు. అమరావతిపై ప్రజల దృష్టి మళ్లించడానికే ఆంధ్రజ్యోతి కార్యాల యంపై వైసీపీ నేతలతో దాడులు చేయించారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మూడు రాజధా నుల పేరుతో ప్రాంతాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య జగన్ చిచ్చుపెట్టారు. ఆఖరికి దేవుళ్ల మీద కూడా దాడులు చేయించి ప్రజల దృష్టి మళ్లించిన ఘోర చరిత్ర ఆయనది. రాజధాని అనే మాటను ప్రజలు మర్చిపోయేలా చేయడానికి ఐదేళ్లు కుట్రలు చేశారు. కానీ చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా భావించి, అమరావతి త్యాగాలను వృధా పోనివ్వనని ఇచ్చిన మాటను ఈరోజు నిలబెట్టుకున్నారు.

**అమరావతికి చట్టబద్ధత చంద్రబాబు ఘనతే**

చంద్రబాబునాయుడు విజన్ చూసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు గర్వపడుతున్నారు. 2029కల్లా అద్భుతమైన రాజధానిని నిర్మించుకుంటామనే నమ్మకాన్ని ఆయన కల్పించారు. జగన్ రెడ్డి హయాంలో భయపడి అమర్‌రాజా వంటి కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోయాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు మళ్లీ అనేక కంపెనీలు వస్తున్నాయి. యువతకు ఉద్యోగాలు వస్తున్నాయి. అమరావతిని ఒక పసిబిడ్డలా కాపాడుకుంటూ వచ్చి, ఈరోజు దానికి తిరుగులేని చట్టబద్ధత కల్పించిన ఘనత చంద్రబాబుదే. రాజధానిపై జగన్ రెడ్డి మాట్లాడుతున్న “మావిగన్” అనే పదాన్ని చూసి చిన్నపిల్లలు కూడా నవ్వుకుంటున్నారు. అసలు ఆయనకు మతిస్థిమితం ఉందో లేదో అని ప్రజలు అనుమానిస్తున్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా కనీసం రాజధాని అవసరం లేదన్నట్లు మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం. గతంలో రాజధానిని ‘శ్మశానం’ అన్న నాయకులే సిగ్గులేకుండా అదే అమరావతిలో రాజకీయం చేశారు. ఇప్పుడు మీ అవసరం లేకుండానే అమరావతి విశ్వనగరంగా ఎదుగుతోంది. సాక్షి మీడియాలో ఏనాడైనా నిజాలు రాశారా? సొంత బాబాయ్ గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించి, ఆ నెపం చంద్రబాబుపై నెట్టిన నీచ చరిత్ర మీది. ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా చంద్రబాబుపై ఒక్క కేసు నిరూపించలేకపోయారు. ఎందుకంటే మీరు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు కాబట్టి. సొంత బాబాయ్ హంతకులను కాపాడటానికి సీబీఐని అడ్డుకున్న జగన్ రెడ్డి ఈరోజు ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారు? మీడియా సంస్థలపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. జగన్ రెడ్డి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికే మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇలాంటి పనులు కొనసాగిస్తే రేపు ఆ సీట్లు కూడా రావు. ఆంధ్రజ్యోతిపై జరిగిన దాడిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి అరాచక శక్తులకు బుద్ధి చెప్పాలి’ అని శిరీష కోరారు.

# ‘గ్రేడ్-3 మున్సిపాలిటీ’గా గొల్లప్రోలు నగర పంచాయతీ!

**డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చొరవతో పెరిగిన హోదా**

గొల్లప్రోలు (చైతన్యరథం): జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురాన్ని మోడల్‌తీర్చిదిద్దే క్రమంలో మరో కీలక విజయం సాధించారు. ఆయన ప్రత్యేక చొరవతో గొల్లప్రోలు నగర పంచాయతీని ‘గ్రేడ్-3 మున్సిపాలిటీ’గా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న క్రమంలో ఈ కీలక మార్పు చోటుచేసుకుంది.

మున్సిపాలిటీ హోదా దక్కడం ద్వారా గొల్లప్రోలు ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన మరింత వేగవంతం కానుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ ద్వారా కింది ప్రయోజనాలు చేకూరనున్నాయి:

అంతర్గత రహదారులు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, మెరుగైన పారిశు ధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులు వేగంగా జరుగుతాయి.

మున్సిపాలిటీకి గ్రూప్-2 స్థాయి అధికారి కమిషనరుగా నియమితులవుతారు.

పెరిగిన హోదాకు అనుగుణంగా అదనపు సిబ్బంది అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు పాలనాపరమైన సేవలు మరింత చేరువవుతాయి.

మున్సిపాలిటీగా హోదా పెరిగినప్పటికీ పన్నుల రూపంలో గానీ, ఇతరత్రా గానీ ప్రజలపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడదని అధికారులు స్పష్టం చేశారు. కేవలం అభివృద్ధి, సేవల విస్తరణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గొల్లప్రోలు ప్రాంత ప్రజలు, కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిజాలు మాట్లాడితే దాడులా..

**- మీడియా స్వేచ్ఛ అణచివేత హేయం**

**- జగన్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ ధ్వజం**



ఢిల్లీ (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్‌రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే దాడులా? విశ్లేషిస్తే దౌర్జన్యాలా? అని ఫైర్ అయ్యారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ రౌడీ మూకల దాడిని ఖండించారు. మీడి యా స్వేచ్ఛను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని చెప్పారు. నిజాలు మాట్లాడితే భౌతిక దాడులకు దిగడం జగన్ అండ్ కో బలహీనతకు సంకేతమని ఎద్దేవా చేశారు. ఈ అరాచక సంస్కృతిని ప్రతిఒక్కరూ ఖండించాలని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఫోర్త్ ఎస్టేట్ అని పిలిచే మీడియాపై ఇలాంటి దాడులు భవిష్యత్తులో రాజకీయ పార్టీల జవాబుదారీతనాన్ని ప్రశ్నా ర్థకం చేస్తాయన్నారు. విశ్లేషణ నచ్చకపోతే ప్రజాస్వామ్య బద్ధంగా సమాధానం చెప్పాలి లేదా చట్టపరంగా ముందుకెళ్లాలి. కానీ, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలే స్వయంగా రోడ్లపైకి వచ్చి దాడులను ప్రోత్సహించడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. వైసీపీ వైఫల్యాలు మభ్యపెట్టడం, గత పాలనలో జరిగిన తప్పిదాలను, ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి వేగాన్ని తట్టుకో లేక ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ఇటువంటి దాడులకు దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అన్నవరం, చిన్న తిరుపతి ఆలయాలకు**

# ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల నియామకం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని మరో రెండు ప్రముఖ దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియ మించింది. ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఎన్.వి.సుధాకర్‌రావుతో పాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. అలాగే కాకినా డ జిల్లా అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఇనుకంటె వెంకట రోహిత్‌తో పాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. ఈ మేరకు కూట మి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు దేవాలయాల్లోని పాలక మండలి సభ్యులుగా 13 మంది టీడీపీ, 2 జనసేన, ఒక బీజేపీ సభ్యులకు చోటు కల్పించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి, విజయవాడ దుర్గ గుడి, శ్రీశైలం దేవాలయాల చైర్మన్లు, పాలక మండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. అలాగే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వరుసగా నామినేటెడ్ పోస్టులను దశల వారీగా భర్తీ చేసిన విషయం విదితమే. 2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి బరిలో నిలిచి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు, దేవాలయాల పాలక మండలిలో ఈ మూడు పార్టీలకు చెందిన నేతలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు.

## ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన హజ్ చైర్మన్



అమరావతి (చైతన్యరథం): మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిత్తూరి శ్రీధర్‌ను హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్‌బాషా మర్యాదపూర్వకలంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు అప్పగించిన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో, బాధ్యతా యుతంగా నిర్వహించాలని సూచించారు. హజ్ కమిటీ కార్యకలా పాలకు, యాత్రికుల సౌకర్యార్థం ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ నెల గన్నవరం విమానాశ్రయం నుంచి హజ్ యాత్రకు బయలుదేరబోతున్న యాత్రికులకు స్వయంగా వీడ్కోలు పలిక అభినందనలు తెలియజేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విచ్చేస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు హసన్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. హజ్ యాత్రికులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేస్తామని తెలిపారు.

## యథావిధిగానే ఎన్టీఆర్ వైద్యసేవలు

**10 రోజుల్లో చెల్లింపునకు ప్రభుత్వం సుముఖం**




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్యసేవలు యథావిధిగానే కొనసాగుతాయని 'ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసి యేషన్' (ఆషా) తెలిపింది. ప్రభుత్వం తమ సమస్యపై సానుకూలంగా స్పందించిందడంతో సమ్మె విరమించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించారు. నెట్వర్క్ ఆస్పత్రుల్లో యథావిధిగా ఎన్టీఆర్ వైద్య సేవలు కొనసాగనున్నాయి. బకాయిల్లో రూ.వెయ్యి కోట్లు 10 రోజుల్లో చెల్లించేందుకు ప్రభు త్వం హామీ ఇచ్చింది. మిగతా రూ.వెయ్యి కోట్లు రెండో త్రైమాసి కంలో ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు 'ఆషా' వెల్లడించింది.

# జగన్‌ను నమ్మేవాళ్లెవరు?

## అమరావతి నిర్మాణ వ్యయంపై దుష్ప్రచారమా!

అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ అండ్ కో చేస్తున్న దుష్ప్రచారం రాజకీయ దురుద్దేశ్యంతోనే. వైసీపీ చేస్తున్న అవినీతి ఆరోపణలకు, వారుచెప్పే భారీ అంకెలకు ఎటువంటి ఆధారాలు లేవు. అమరావతి నిర్మాణం అడ్డుకోవడం.. ప్రజల్లో అనుమానాలు రేకెత్తించడం.. విజన్‌ను దెబ్బతీయడం ఇవే వారి లక్ష్యాలు. అమరావతిలో 20వేలమంది కార్మికులు, వందల యంత్రాల హోరు, రాత్రి పగలు తేడాలేకుండా పనులు జరగడంచూసి అక్కస్సుతో 'అవినీతి విషం' చిమ్ముతున్నారు. కక్షపూరిత రాజకీయాలతో అమరావతి నిర్మాణంపై బురద చల్లడం రాష్ట్ర ప్రయోజనాలకు ప్రమాదకరం. మాజీ ముఖ్యమంత్రి హోదాలో తాను సాగించే అవినీతి ప్రచారాన్ని ప్రజలు విశ్వసిస్తారనుకోవడం జగన్ భ్రమ. నిలువెల్లా విషం నింపుకొని ఘోరాలు జరిగిపోతున్నట్టు ప్రజలను నమ్మించేందుకు పడరానిపాట్లు పడుతున్నారు జగన్ అండ్ కో.

అవినీతి బురదతో అమరావతిని మసకబార్చే ప్రయత్నం వైసీపీది. వైసీపీ సాగిస్తోన్న ఆరోపణల పర్వంలో ఒక్క ఆధారం లేకపోవడం –వాళ్లు సాగిస్తోన్న దౌర్భాగ్య రాజకీయాలకు పరాకాష్ట. రాజకీయ లబ్ధికోసం అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం.. రాష్ట్ర భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడమే. నిరూపణలేని ఆరోపణలను గొంతు చించుకుని అరిచినంత మాత్రాన.. జగన్ రెడ్డి సుద్దపూస విమర్శలు వినేవాళ్లెవరూ లేరు. అమరావతిలో సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, అధికారుల నివాస సముదాయాల నిర్మాణాలు కళ్లకు కనిపిస్తున్నవే. చదరపు అడుగు నిర్మాణానికి రూ.10 వేలనుంచి 13వేల దాకా ఖర్చు పెడుతున్నారన్నది జగన్ ఆరోపణ. అమరావతిలో నిర్మాణంలోవున్న ఏ భవనంపైనా అంత ఖర్చు లేనే లేదు. అధికారిక లెక్కల ప్రకారం.. సవరించిన ధరలమేరకు చదరపు అడుగు నిర్మాణానికి కనిష్ఠంగా రూ.5వేలు, గరిష్ఠంగా 6,884 మాత్రమే ఖర్చవుతుందన్నది కాదనలేని సత్యం. అట్లాగే అమరావతి నేల స్వభావం దృష్ట్యా, సాధారణ పునాదులు వేయడం సాధ్యం కాదు. భవనం బరువును తట్టుకోనేవిధంగా లోతైన పైల్ ఫౌండేషన్, భారీ రాఫ్ట్ ఫౌండేషన్ వేయడం వలన సాధారణ భవనాలకంటే 20నుంచి 30శాతం అదనపు ఖర్చవుతున్నట్టు సమాచారం. కృష్ణానది సమీపంలో ఉండటం వల్ల తేమను తట్టుకునే ప్రత్యేక రసాయనాలు, స్టీల్ వినియోగించాల్సి ఉంటుంది.

2018లో అనుకున్న అంచనా వ్యయానికి, 2024–25లో చేసే ఖర్చుకు చాలా తేడా ఉంటుంది. సిమెంట్.. స్టీల్.. గత ఐదేళ్లలో నిర్మాణ సామగ్రి ధరలు 40శాతం పైగా పెరిగాయి. నైపుణ్యం కలిగిన కార్మిక వేతనాలూ భారీగా పెరిగాయి. ప్రధానంగా జగన్‌రెడ్డి అమరావతి పనులను నిలిపివేయడంవల్లే ఈ అదనపు భారం పడిందన్న విషయం జగన్ అండ్ కో గ్రహించాలి. ఒక సాధారణ ఇల్లుకట్టుకునే ధరతో, ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణాన్ని పోల్చడం వైసీపీ అజ్ఞానానికి నిలువుటద్దం. కుట్రపూరిత ఆరోపణలకు నిదర్శనం. సచివాలయం టవర్లలో నిర్మాణం, వసతులు, ఫర్నిచర్, ఇతర సదుపాయాలతో కలిపి చదరపు అడుగుకు అవుతున్న ఖర్చు గరిష్ఠంగా రూ.5వేలు. 2014–19 నడుమ ప్రతిపాదించిన నిర్మాణ వ్యయం రూ.3,200గా ఉంటే, ఇప్పుడు పెరిగిన ధరలతో రూ.5 వేలకుచేరింది. అంటే సగటున రూ.1,800 పెరిగింది. ఇందుకు కారణం జగన్ రెడ్డే. ఆనాడు రాజధాని పనులను ఆపకుండా కొనసాగించివుంటే.. ఈ పాటికి సచివాలయం బ్లాకుల నిర్మాణం పూర్తై అదనపు ఖర్చు భారం ప్రభుత్వంపై పడేదికాదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల కోసం పెద్దఎత్తున భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. కానీ జగన్ చెబుతున్న ఖర్చు ఎక్కడా లేదు. ఇందులో గరిష్టంగా చదరపు అడుగుకు రూ.6,884 ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. గతంలో దీని అంచనా రూ.4,200. ఇవేవీ కనికట్టు లెక్కలు కావు. అమరావతి నిర్మాణ వ్యయం పెరగడానికి కారణమైన జగనే.. నిర్మాణ వ్యయం పెరిగిందంటూ మొసలి కన్నీరు కార్చడం రాష్ట్ర రాజకీయాల్లోనే విడ్డూరం!

తానేం చేసినా తప్పులేదు, అంతా బ్రమ్మాండమని ప్రచారం చేసుకోవడం దిట్ట జగన్‌రెడ్డి. తన హయాంలో.. విశాఖలోని రుషికొండ తలతెంచి.. రాజసౌధం నిర్మించుకున్న విషయం విస్మరిస్తే ఎలా? అక్కడ రూ.500 కోట్లతో నిర్మాణం చేపట్టి.. ముందు టూరిజం రిస్టార్ట్ అని.. చివరకు సీఎం క్యాంపు కార్యాలయంగా మార్చాలని ప్రయత్నించిన ఘనత జగన్‌దే. రుషికొండ ప్యాలెస్‌ను ప్రభుత్వ ఖర్చుతోనే నిర్మించారు. సగటున ఒక్కో చదరపు అడుగు నిర్మాణానికి అయిన ఖర్చు రూ.15,293. ఆ ప్యాలెస్‌లో ఒక బాత్‌రూం ఇంటీరియర్ ఖర్చే రూ.16 లక్షలని సమాచారం. ఇంటీరియర్ టెండర్‌ను ఆయన తన సొంత మనుషులకు, బంధువులకు కట్టబెట్టిన ఉదంతం బహిరంగ రహస్యమే. తాను అవినీతి బురదలో మునిగినట్లే, అమరావతిలోనూ జరుగుతోందని జగన్‌రెడ్డి భ్రమపడటం.. అతని రాజకీయ విజ్ఞతకు తార్కాణం. రుషికొండ ప్యాలెస్ నిర్మాణాన్ని చట్టాలు, నిబంధనలు ఉల్లంఘించి ఎలా కట్టారో? ప్రజాధనం ఎంతలా దుర్వినియోగం చేశారో? దేశమంతా చూసింది. ఇప్పుడు తానేదో ఉద్ధరించినట్టు కూటమి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నట్టు జగన్‌రెడ్డి సుద్దపూస కబుర్లు చెప్పడం చూసి జనం నవ్వుతున్నారు.

అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ రెడ్డి చేస్తున్న దుష్ప్రచారంలో డొల్లతనం కనపడుతుంది. సాధారణ భవన నిర్మాణానికి, అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఐకానిక్ భవనాలకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలి జగన్ అండ్ కో. అమరావతిలో నిర్మిస్తున్నవి కేవలం ఇటుక, సిమెంట్ కట్టడాలు కావు. హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ టవర్ల నిర్మాణాలు. ఇవి శతాబ్దాలపాటు నిలిచి ఉండేలా, భూకంపాలను తట్టుకునే గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మిస్తున్నవి. అంతే కాదు ప్రతి పైసా ఖర్చు కూడా అంతర్జాతీయస్థాయి టెండర్ల ప్రక్రియ ద్వారానే నిర్ణయించబడింది. ఎల్‌అండ్‌టి, షాపూర్జీ పల్లోంజీ వంటి దిగ్గజ సంస్థలు పనులను దక్కించుకున్నాయి. మార్కెట్ రేట్ల ప్రకారమే అంచనాలుంటాయి తప్ప, వ్యక్తులు ఇష్టానుసారంగా పెంచేవి కావు. ఒక భవనం ఖర్చు అంటే కేవలం గదుల నిర్మాణం మాత్రమే కాదు. అందులో ఉండే సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషనింగ్, ఐటీ నెట్‌వర్కింగ్, ఫైర్ సేఫ్టీ సిస్టమ్స్, పవర్ బ్యాకప్ మరియు ఇంటీరియర్ ఫినిషింగ్ అన్నీ కలిపి ఉంటాయి. ఏదేమైనా సచివాలయం మన రాష్ట్ర గౌరవ చిహ్నం. తెలంగాణలో నిర్మించిన కొత్త సచివాలయానికి లేదా కేంద్ర ప్రభుత్వం నిర్మించిన సెంట్రల్ విస్టాకు అయిన ఖర్చులతో పోల్చి చూస్తే, అమరావతి వ్యయం ఏమాత్రం అధికం కాదు.

అమరావతి నిర్మాణ వ్యయం పేరుతో జగన్‌రెడ్డి, ఆయన ముఠా చేస్తున్న ప్రచారం వాస్తవ లెక్కలకూ దూరంగా ఉన్న మాయాజాలం. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని ప్రజలే గ్రహించాలి. అమరావతి నిర్మాణం ఒకేసారి ఖర్చుచేసే, ఒక్కసారిగాపడే భారంగా ఎప్పుడూ ప్రణాళిక చేయలేదు. ఇది దశలవారీగా, అవసరానికి అనుగుణంగా పెట్టుబడులు పెట్టే లాంగ్ టర్మ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్. జగన్‌వర్గం దీన్ని ఉద్దేశపూర్వకంగా లక్షల కోట్లు వెంటనే ఖర్చు అన్నట్టుగా చూపిస్తూ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. భూముల విలువ పెరగడం, కమర్షియల్ డెవలప్‌మెంట్ ద్వారా వచ్చే ఆదాయం, అంతర్జాతీయ సంస్థల రుణాలు, ఇవన్నీ కలిసి ప్రభుత్వంమీద నేరుగా భారం పడకుండా ప్రాజెక్ట్ ముందుకు తీసుకెళ్లే విధంగా రూపుదిద్దుకున్నాయి. ఇది దాచిపెట్టి, ప్రజలపై అప్పుల భారమని చెప్పడం నిస్సందేహంగా అజ్ఞానమే. ప్రజా రాజధాని అమరావతిపై ఆదినుంచీ కపట నాటకాలతో కక్ష పెంచుకున్న జగన్‌రెడ్డి.. ఆ బ్రాండ్‌ను బలహీనపర్చేందుకు ముసుగు దాడి చేయడం.. నిస్సందేహంగా వెర్రిబాగులతనం, సుద్దపూసతత్వం!!

**- నాదెండ్ల బ్రహ్మం,**

**చైర్మన్, రాష్ట్ర కమ్మ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్**

# రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు గౌరవం

**● నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**



కురుపాం (చైతన్యరథం): రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్రను కలిగి ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేసి రైతుల గౌరవాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరింత పెంచారని ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం పెదగొత్తిలి గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. గతంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఫోటోతో జారీ చేసిన భూమి పాస్ పుస్తకాలను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పాస్ పుస్తకాలను జారీ చేయడం గర్వకారణమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూముల రీ-సర్వే ప్రక్రియను పూర్తిచేసి, స్పష్టమైన హక్కులతో రైతులకు పాస్‌పుస్తకాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు. తమ భూమికి తమ ఫోటోతోనే పాస్ పుస్తకాలు అందడం వల్ల రైతులకు మరింత భరోసా, గౌరవం కలిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ లోకనాథం, తహసిల్దార్ జయ, నాయకులు కడాయి, శంకర్, సుకేష్ చంద్ర, ప్రదీప్, సుబ్బలక్ష్మి, మంజువాణి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలి

**●నిర్దేశిత సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయాలి : ఎం.వి ప్రణవ్ గోపాల్**




విశాఖపట్నం (చైతన్యరథం): వి.ఎం.ఆర్.డి.ఎ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో పని చేయాలని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ సూచించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌తో కలిసి సూచించారు. మంగళవారం ఉదయం సమావేశమందిరంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... ఇంజినీరింగ్ విభాగంలో అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వటం జరిగిందని, అందువల్ల ఉద్యోగులంతా తమ విధులను మరింత సమర్థవంతంగా చేయాలని కోరారు. నిర్దేశిత గడువులోగా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ వద్దని ఆదేశించారు. తద్వారా సంస్థ పేరుని ఇనుమడింపచేయాలని కోరారు. ప్రధానంగా పర్యాటక ప్రాంతాల్లో అన్ని ప్రాజెక్టులు, కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం, రహదారులు నిర్మాణం, కార్యాలయ నిర్వహణ ఇలా అన్నింటినీ నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ తేజ్ భరత్ మాట్లాడుతూ... ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనకి సంబంధించి సమీక్షించారు. పనుల స్థితిని తెలుసుకున్నారు. పనులను మరింత వేగవంతం చేసేందుకు ఆయా విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్ఈలు భవాని శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే గణబాబు




విశాఖపట్నం పశ్చిమ (చైతన్యరథం): ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు మంగళవారం గోపాలపట్నంలోని పిన్నమనేని బ్యాంకెట్ హాల్‌లో 89, 90, 91 మరియు 92 వార్డుల అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యలపై అన్ని శాఖల అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు మరియు భవిష్యత్తు కార్యాచరణపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల నుంచి వచ్చిన వినతులపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన కూటమి ప్రభుత్వ లక్ష్యం

**●విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్**



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని ఎన్.జి.జి.ఓ కాలనీలో ఉన్న జి.వి.ఎమ్.సి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా బాల్యం సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి విద్యా అభ్యాసంపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి పాఠశాలను సందర్శించిన ఎంపీ, విద్యార్థుల ప్రతిభను పరిశీలించడంతో పాటు వారికి అందుతున్న విద్యా సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పరిశీలించే క్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల సామర్థ్యం, విద్యార్థుల హాజరు శాతం వంటి అంశాలపై పాఠశాల సిబ్బందితో చర్చించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్నారని, 13 తరగతి గదుల ద్వారా సుమారు 390 మంది విద్యార్థులకు సరిపడా వసతులు ఉన్నాయని తెలిపారు. అయితే సిబ్బంది కొరత మరియు కొన్ని మౌలిక వసతుల లోపాలను గుర్తించిన ఎంపీ, ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ పాఠశాలను స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద గుర్తించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇదే ప్రమాణాలతో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. రాబోయే మూడు నుంచి నాలుగు సంవత్సరాల్లో ఈ పాఠశాలను పూర్తి సామర్థ్యంతో నడిచే అత్యుత్తమ విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, టీడీపీ యువనాయకుడు ముక్కా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు ప్రకంపనలు

**●రూ.700 కోట్ల ప్రచారం ఖర్చుతో రెండు మెడికల్ కాలేజీల నిర్మించవచ్చు**

**●పాస్ బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో గంటా మండిపాటు**



భీమిలి (చైతన్యరథం): క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో హద్దులు సహా మొత్తం భూమి వివరాలు తెలిపే పాస్ బుక్‌ను రాజముద్రతో ప్రభుత్వం అందిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండలం మామిడిలోవ పంచాయతీలో మంగళవారం నవీకరించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఆయన రైతులకు పంపిణీ చేశారు. పొరపాట్లు లేని పాస్ పుస్తకాలను ఆయా భూ యజమానులకు ప్రతి నెల అందిస్తున్నామన్నారు. వైసీపీ హయంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిందని పేర్కొన్నారు. పట్టాదార్ పాస్ బుక్ లు, సర్వే రాళ్లపై ఫోటోల కోసం జగన్మోహన్‌రెడ్డి రూ.700 కోట్ల వృధా ఖర్చు చేశారని, ఆ సొమ్ముతో 2 మెడికల్ కాలేజీలు, 10 హైస్కూల్స్ నిర్మించవచ్చని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూమి పత్రాలంటే రైతులకు సెంటిమెంట్ అని, జగన్ వారి భావోద్వేగాలతో పరిహాసమాడారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని, ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అనుభవజ్ఞుడైన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల ఆలస్యం కాకుండా జీతాలివ్వడం సహా రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని వెల్లడించారు. బోని, ముచ్చర్ల, శిర్లపాలెం తదితర గ్రామాల్లో ఇనాం సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మార్వో ఎస్.సూరిబాబు, ఎంపీడీఓ జానకి, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కుమారి లక్ష్మి, బలిరెడ్డి మల్లికార్జునరావు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో టీడీపీలోకి చేరికలు



సాలూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని మెంటాడ మండలం పిట్టాడ పంచాయతీ వాణిజ గిరిజన గ్రామం పరిధిలోని 50 గిరిజన కుటుంబాలు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ, "టీడీపీ ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందించేందుకు కట్టుబడి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్ బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే మా లక్ష్యం. చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు గట్టి నమ్మకంతో టీడీపీలో చేరుతున్నారని అన్నారు. వైసీపీ నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, రాష్ట్ర రాజధాని అమరావతిని దేశం మొత్తం స్వాగతిస్తున్నా వైసీపీ నాయకులకు మాత్రం ఈ విషయం మింగుడుపడక పిచ్చి వాగుడు వాగుతున్నారని అన్నారు.

# పనిచేసే వాళ్లకే పార్టీలో పదవులు : సియ్యారి దొన్నుదొర



అరకు (చైతన్యరథం): గడచిన ఐదేళ్ల కాలంలో గ్రామాల్లో మీరు అందించిన సేవలు బాగుంటే మళ్ళీ మీరే సర్పంచ్ కావచ్చు అని తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. పెదబయలు మండల సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా పదవి విరమణ పొందిన సర్పంచులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేసే భాగ్యం సర్పంచులకు దక్కుతుందని అన్నారు. సర్పంచ్‌గా గెలవడం అంత సులువు కాదని అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. వ్యక్తిగత చరిత్ర, క్యారెక్టర్, కుటుంబం, గుణగణాలు అన్నీ పరిగణలోకి తీసుకున్నకే గ్రామీణులు సర్పంచ్‌గా ఆమోదిస్తారని ఆయన చెప్పికొచ్చారు. పెదబయలు మండలంలో యువకులు, ఉత్సాహవంతులు సర్పంచ్లుగా ఐదేళ్లు సేవలందించారని పేర్కొన్నారు. ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయగలమా? అని అంటే అది సాధ్యం కాదన్నారు. గ్రామాభివృద్ధి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉంటుందని తెలిపారు. శక్తివంచన లేకుండా గ్రామం అభివృద్ధి చెందాలని నిరంతరం తపన పడే వ్యక్తి సర్పంచ్ అని అన్నారు. మరో ఐదు నెలల్లో మళ్లీ గ్రామపంచాయతీ ఎన్నికల రాబోతున్నాయని పనిచేసే వాళ్ళకే పోటీ చేసే అర్హత ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 23 గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే చినరాజప్ప



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లా అచ్చంపేటలోని మాజీ ఉప ముఖ్యమంత్రి, సీనియర్ నాయకులు నిమ్మకాయల చినరాజప్ప నివాసంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, కీలక నేతలు మంగళవారం సమావేశమయ్యారు. జిల్లావ్యాప్తంగా రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై ప్రధానంగా ఈ భేటీలో నేతలు సుదీర్ఘంగా చర్చించారు. రైతాంగానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న రైస్ మిల్లర్లకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ అండగా నిలవాలని ఈ సందర్భంగా నేతలు నిర్ణయించారు. సమావేశంలో చర్చించిన అంశాలను క్రోడీకరించి, మిల్లర్ల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని నేతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కీలక సమావేశంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో పాటు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పామర్రులో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



పామర్రు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూమి హక్కులు మరియు పట్టాదారు పాస్ పుస్తకాల చట్టం, 1971 – రీసర్వే చేసిన గ్రామాలలో రాజకీయ పార్టీల లోగోలు, పేర్లను తొలగించి ప్రభుత్వ చిహ్నంతో కొత్త పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం నియోజకవర్గంలోని పమిడిముక్కల మండలం, గోపువానిపాలెం గ్రామంలో 189 "కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను" పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తన చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 21 నెలలలో రైతుల ప్రగతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, గత ప్రభుత్వం రైతుల పాస్ పుస్తకాలపై సొంత ఫోటోలను ముద్రించి ఎటువంటి ఉపయోగం లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలను నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడం దారుణం : ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై జరిగిన దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమేనని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని తన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర రాజధాని అమరావతికి కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడాన్ని జీర్ణించుకోలేక వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో వైసీపీ చర్యలను బహిర్గతం చేస్తూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రచురిస్తున్న కథనాలు, వీకెండ్ కామెంట్స్‌ను తట్టుకోలేక ఆ కార్యాలయంపై దాడి జరిపించడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. గతంలో వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన అరాచకాలు, అకృత్యాలను వెలుగులోకి తీసుకురావడంలో, అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన అన్యాయాలను ప్రజలకు తెలియజేయడంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముఖ్య పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. అమరావతి అంశంలో ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని బట్టబయలు చేస్తూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజల తిరస్కరణకు గురైన మాజీ ప్రజా ప్రతినిధులు వారి ఉనికిని కాపాడుకోవడం కోసం హైదరాబాద్‌లో ఏబీఎన్ కార్యాలయం వద్ద ప్రగల్భాలు పలకడం దురదృష్టకరమన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా టీడీపీ

**●నారా లోకేష్ చొరవతో ప్రమాద భీమా రూ.15 లక్షలు అందజేత**



తాడేపల్లి (చైతన్యరథం): పట్టణంలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తన నిబద్ధతను మరొకసారి చాటింది. ప్రమాదంలో చనిపోయిన మూరతోట సుబ్బారావు, సంగం శ్రీనివాసరావు, బూదాల దాసుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాద భీమా చెక్కులను, మంగళవారం పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ... పార్టీకి విశ్వాసంగా సేవలందించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కష్టకాలంలో కార్యకర్తల పట్ల అండగా నిలబడటం తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని వారు పేర్కొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో వచ్చిన ఈ సహాయంతో బాధిత కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరటనిచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మూరతోట మాణిక్యాలు, సంగం విజయలక్ష్మి, అరుణలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి, అలాగే స్థానిక టీడీపీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఎప్పుడూ కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఆంధ్రుల రాజధాని అమరావతి... మెంటలోళ్ళ రాజధాని మావిగన్

**● మనం జై అమరావతి అంటే...జగన్ నై అమరావతి అంటున్నాడు**

**● మండిపడ్డ మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



మైలవరం (చైతన్యరథం): ఆంధ్రుల రాజధాని అమరావతి...మెంటలోళ్ళ రాజధాని మావిగన్ అని, మనం జై అమరావతి అంటే... జగన్ నై అమరావతి అంటున్నాడని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మండిపడ్డారు. కొండపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జై అమరావతి అంటూ నినదించారు. ప్రజాదర్బారులో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ "అమరావతి రాజధానిపై జగన్ కుట్ర పన్నాడు. అసెంబ్లీలో తీర్మానం, పార్లమెంటులో చట్టబద్ధత, రాజ్యసభలో ఆమోదంతో ఆంధ్రుల ఏకైక రాజధానిగా అమరావతి చట్టమైనందుకు ప్రధాని మోదీకి, సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. 2019 ఎన్నికల ముందు నేను అమరావతికి వ్యతిరేకం కాదని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి గత ప్రభుత్వంలో మూడు రాజధానులు అని నాటకాలు ఆడారు. మళ్ళీ అమరావతికి చట్టబద్ధత వస్తుంటే చివరి నిమిషంలో మావిగన్ అని కొత్త నాటకానికి తెరలేపారు. ఆంధ్రప్రదేశ్ బాగుపడటం జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం ఇష్టం లేదు. 2024 ఎన్నికల తర్వాత కూడా మన ప్రాంతానికి చెందిన నాయకుడు కూడా మూడు రాజధానుల నిర్ణయంపై ప్రజాభిప్రాయం కోసం వెళ్తే దానికి వ్యతిరేకంగా, అమరావతికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఇదే విషయాన్ని తమ అధినాయకునికి చెబుతాను అని అన్నాడు. అమరావతికి వ్యతిరేకంగా ఓటు వేసిన పార్టీకి బుద్ధి చెప్పాలి. గ్రామాల్లో వైసీపీ నాయకులను ప్రజలు దీని గురించి ప్రశ్నించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు.

**ఏపీ సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

అమరావతి అంటే 29 గ్రామాలు మాత్రమే కాదు. మన ప్రాంతం కూడా రాజధానిలో భాగమే. అమరావతి రాజధానికి కాపాడుకోవడం మనందరి బాధ్యత. కోస్తాంధ్రకు డేటా సెంటర్లు, పరిశ్రమలు వస్తుంటే, రాయలసీమకు పెట్టుబడులు, వ్యవసాయ, ఉద్యానవన సంబంధిత పరిశ్రమలు వస్తున్నాయని ఏపీ సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట సంజీవని

**●జగ్గయ్యపేటలో 36 మందికి రూ.13.50 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ భారీగా ఖర్చులు అయ్యాయి. ఈ నేపథ్యంలో వారు తమ మెడికల్ బిల్లులను స్థానిక నాయకుల ద్వారా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం పొందేందుకు సిఫార్సు చేశారు. ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన మొత్తం రూ.13,50,200 విలువైన చెక్కులను మంగళవారం జగ్గయ్యపేట మండలంలోని 36 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నివాసంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గిస్తూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సహాయం అందించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల జీవితాల్లో మార్పు లక్ష్యంగా పనిచేయాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం): ప్రభుత్వ ఉద్యోగులు కేవలం జీతం కోసమే కాకుండా, పేదల జీవితాల్లో మార్పు తెచ్చే లక్ష్యంతో పనిచేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచించారు. వినుకొండ పురపాలక సంఘ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు, రైతులకు ఏది అవసరమో గుర్తించి ఆ పనులకే నిధులు ఖర్చు చేసే బాధ్యతను అధికారులు తీసుకోవాలని, అంకితభావంతో పనిచేసినప్పుడే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార' కార్యక్రమాన్ని నియోజకవర్గవ్యాప్తంగా విజయవంతం చేయడానికి అధికారులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి హామీ నిధులు, మ్యాచింగ్ గ్రాంట్లను సద్వినియోగం చేసుకుంటూ చెక్ డ్యామ్‌లు, వాటర్ షెడ్స్, ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో 'నీరు-చెట్టు' కార్యక్రమం ద్వారా బొల్లాపల్లి వంటి మెట్ట ప్రాంతాల్లో కూడా భూగర్భ జలాలు పెరిగాయని, తద్వారా అక్కడి రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారని గుర్తుచేశారు. రైతుల ఆదాయం రెండు మూడు రెట్లు పెరిగేలా హార్టికల్చర్ పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని, లాభసాటి వ్యవసాయం దిశగా రైతాంగాన్ని చైతన్యపరచడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో వినుకొండ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డ్వామా పిడి ఎ సిద్ధ లింగమూర్తి,నూజండ్ల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ రెడ్డి, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**◆ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై దాడులను తీవ్రంగా ఖండించిన ఏపీ ప్రభుత్వ విప్**




గన్నవరం (చైతన్యరథం): పత్రికా కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మచిలీపట్నం కోర్టుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ కార్యాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. గతంలో పార్టీ కార్యాలయాలపై దాడులు చేసిన వైసీపీ శ్రేణులు ఇప్పుడు పత్రికా కార్యాలయాలపై కూడా దాడులకు దిగడం సిగ్గుచేటని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ముట్నూరి కృష్ణారావు మచిలీపట్నం కేంద్రంగా ఆంధ్ర పత్రికను నడిపినప్పుడు బ్రిటిష్ పాలకులు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. మీడియాను ఫోర్త్ ఎస్టేట్‌గా గౌరవించాలే తప్ప కార్యాలయాల ధ్వంసం అనాగరికమని, ఇలాంటి చర్యల వల్ల ప్రజల్లో విశ్వాసం కోల్పోతారని హెచ్చరించారు. ఏబీఎన్ యాజమాన్యానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ పాలనలో తనపై అక్రమంగా హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వంటి తప్పుడు కేసులు బనాయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నందుకు ఈ కేసులు పెట్టారని, దీని కారణంగా 18 నెలల పాటు తన పాస్‌పోర్ట్ రాక అమెరికాలో ఉన్న వ్యాపారాలను చూసుకోవడానికి వెళ్లలేకపోయానని తెలిపారు. ఇటీవల హైకోర్టు ఆదేశాల మేరకు పాస్‌పోర్ట్ లభించిందని... దిగువ కోర్టు ఆదేశాల ప్రకారం నడవాలని సూచించారని తెలిపారు. అమెరికా ప్రయాణానికి సంబంధించిన తేదీలు, వివరాలు ఇవ్వాలని విజయవాడ కోర్టు, మచిలీపట్నం కోర్టు కోరిందని తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించిన అనంతరం, కోర్టు అనుమతితో 18 నెలల తర్వాత అమెరికా వెళ్లే అవకాశం లభించిందని వెల్లడించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఉన్న సమయంలో బ్యాంకును గణనీయంగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సమర్థ నాయకుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ యువ నాయకులు, ఎంపీ కేశినేని శివనాథ్ కుమారుడు కేశినేని వెంకట్ అన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి సమున్నత అభివృద్ధిని కాంక్షిస్తూ, నవ్యాంధ్రప్రదేశ్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో "అమరావతి పవిత్ర జల హారతి" మహోత్సవం విజయవాడ దుర్గా ఘాట్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశినేని వెంకట్ పవిత్ర కృష్ణానదికి జలహారతి ఇచ్చారు. ముందుగా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం సభ్యులు రాష్ట్ర రాజదాని అమరావతి నిర్మాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా సాగాలని సంకల్పిస్తూ రామానుజాచార్యుల విగ్రహం వద్ద తిరుప్పావై పారాయణం చేశారు. అనంతరం కేశినేని వెంకట్ రామానుజాచార్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు కొత్తపట్టాదారు పాస్‌పుస్తకాలు



నందిగామ (చైతన్యరథం): రీ సర్వే పూర్తి అయిన అనంతరం అధికారులు, కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. నందిగామ మండలం చందాపురం గ్రామంలో మంగళవారం రీ సర్వే ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి రైతులకు పాస్‌పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో రీ సర్వేలో వచ్చిన తప్పులను సరిదిద్ది, రాజముద్రతో కూడిన నాణ్యమైన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. భూ రికార్డుల్లో తప్పులు సరిచేసి, రైతుల భూమి హక్కులను రక్షించడం ద్వారా వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని ఆమె అన్నారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూమి వివరాలు, సర్వే నంబర్లు, సరిహద్దులు, ఆధార్ వంటి అన్ని వివరాలు సరిగ్గా ఉన్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పాస్‌పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల భూమి సంబంధిత వివరాలు, మ్యాపులు సులభంగా తనిఖీ చేసుకోవచ్చని అధికారులు వివరించారు.

## నీటి వనరుల సద్వినియోగంతోనే ప్రగతి సాధ్యం : ప్రత్తిపాటి

**◆కారుచోలలో రూ.10లక్షలతో నిర్మించే సీసీరోడ్డు, డ్రైన్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన**



చికలూరిపేట (చైతన్యరథం): ప్రతి నీటి బొట్టును, ప్రకృతి వనరుల్ని సక్రమంగా సద్వినియోగం చేసుకున్నప్పుడే, నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించడంపై రైతాంగం దృష్టి పెట్టాలని, కొన్ని దేశాల్లో నీటియుద్ధాలే జరుగుతున్నాయని, అటువంటి పరిస్థితి రాకూడదంటే నీటిభద్రతపై ప్రతి ఒక్కరూ దృష్టిపెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మంగళవారం ఆయన నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా, యడ్లపాడు మండలం కారుచోల, మైదవోలు గ్రామాల్లో పర్యటించి, స్థానికులకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. కారుచోలలో రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు, డ్రైన్లకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**దొరకనప్పుడే నీటి విలువ తెలుస్తుంది..**

చంద్రబాబునాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న సాగునీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి పెడతారని, దానిలో భాగంగానే గతంలో చెక్ డ్యాములు, నీటి కుంటలు, ఇంకుడు గుంతలు నిర్మించారని ప్రత్తిపాటి చెప్పారు. నీరు పుష్కలంగా ఉన్నప్పుడు రైతులకు ఇబ్బంది ఉండదని, అది దొరకనప్పుడే దాని విలువ తెలుస్తుందన్నారు. ప్రతి రైతు.. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు సాధించడంపై దృష్టి సారించాలని, డ్రిప్, మైక్రో ఇరిగేషన్ వ్యవస్థతో సాగులో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.


## బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ బార్ అసోసియేషన్ నాయకులు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)ని గురునానక్ కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన సీనియర్ న్యాయవాది చలసాని అజయ్ కుమార్ నేతృత్వంలో విజయవాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వి లక్ష్మీనారాయణ, వీ కిరణ్ కుమార్, గవర్నింగ్ బాడీ సభ్యులు పలువురు ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఇటీవల జరిగిన ఎన్నికలలో స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులుగా అత్యధిక మెజారిటీతో గెలిచిన చలసాని అజయ్ కుమార్‌తో పాటుగా విజయవాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. విజయవాడ బార్ అసోసియేషన్ తరపున ఎంపీ కేశినేని చిన్నిను అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. విజయవాడ బార్ అసోసియేషన్ సమస్యలను ఎంపీ కేశినేని చిన్నికి అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వివరించారు. బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే ఎంపీ ఫండ్స్ నుంచి నిధులను విడుదల చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. న్యాయవాదులు తెలిపిన కొన్ని సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండటంతో ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

## 1631 రోజుల అమరావతి ఉద్యమానికి న్యాయం.. గెజిట్‌తో చట్టబద్ధత

**◆ఏబీఎన్‌పై దాడి దుర్మార్గం మీడియాను భయపెట్టే కుట్ర: మాజీ మంత్రి దేవినేని ఉమా**




విజయవాడ (చైతన్యరథం): అమరావతి చట్టబద్ధతకు గెజిట్ విడుదల కావడం రైతులు, మహిళలు సాగించిన దీర్ఘకాలిక పోరాటానికి లభించిన విజయం అని మాజీ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగువారు ప్రజా రాజధాని ఉద్యమంలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. స్వతంత్ర పోరాటం తర్వాత అరుదైన స్థాయిలో 1631 రోజుల పాటు సాగిన అమరావతి ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని ఉమా తెలిపారు. ఈ ఉద్యమంలో రైతులు, మహిళలు చూపిన సహనం, పట్టుదల ఫలించిందని చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి ఉద్యమకారులపై దాడులు చేసి అరాచకాలకు పాల్పడిందని తీవ్రంగా విమర్శించారు. అయినప్పటికీ అమరావతి కోసం పోరాటం ఆగలేదని, ప్రజల సంకల్పం గెలిచిందని పేర్కొన్నారు.

**ఏబీఎన్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం**

ఇదే సందర్భంగా ఏబీఎన్ కార్యాలయంపై వైసీపీ మూకల దాడిని దేవినేని ఉమా తీవ్రంగా ఖండించారు. పోలీసులను తోసేసి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చే ధైర్యం ఉన్న ఛానల్ ఏబీఎన్ అని పేర్కొన్నారు. పత్రికా ఛానల్ నిర్వహిస్తున్న వైసీపీ అసభ్యంగా మాట్లాడిన భాషపై రాష్ట్ర ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

## 'వాట్సాప్ గవర్నెన్స్ & సైబర్ సెక్యూరిటీ' అవగాహన సదస్సు




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సిద్దార్థ యూనివర్సిటీలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో 'వాట్సాప్ గవర్నెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు పెద్దఎత్తున హజరైయ్యారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల చొరవతో 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ (95523 00009) సేవలు, వాట్సాప్ గవర్నెన్స్‌లో ఒక్క మెసేజ్‌తో సామాన్యుడి అరచేతిలోకి 1000కిపైగా ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ మానిటరింగ్ సెంటర్‌గా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏపీ టీఎస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హ్యాకథాన్‌లు నిర్వహిస్తూ, సైబర్ సెక్యూరిటీ రంగంలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన ఇంటర్న్‌లకు శిక్షణతో పాటు ప్రతి నెల రూ.10,000 స్టైఫండ్ అందిస్తున్నామని వెల్లడించారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి విషవలయాలకు యువత దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని మన్నవ మోహన కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీఎస్ ప్రతినిధులు శ్రీనివాస్, దినేష్ సైబర్ సెక్యూరిటీ మరియు వాట్సాప్ గవర్నెన్స్‌పై సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా. పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అందరూ అవగాహన పెంచుకోవాలి

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ పిలుపు



వింజమూరు (చైతన్యరథం): ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వింజమూరు మండల కేంద్రంలో డాక్టర్ మాసలమని చిన్నపిల్లల హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించిన రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఆరోగ్యం అనేది ప్రతి మనిషికి అత్యంత విలువైన సంపద అని, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. వింజమూరు మండలంలో డాక్టర్ మాసలమని ఎంతో నిబద్ధతతో వైద్య సేవలు అందిస్తూ ప్రజలలో ఆరోగ్య చైతన్యాన్ని పెంచుతున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. వైద్య సేవలతో పాటు ప్రజల సమస్యలపై మరింతగా స్పందించేందుకు, సమాజానికి విస్తృతంగా సేవలు అందించేందుకు రాజకీయ రంగంలోకి అడుగుపెట్టాలని మాసలమని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోగులకు మరియు ప్రజలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించి, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వైద్య సిబ్బంది, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

## అధికారులకు ఎమ్మెల్యే ముత్తుముల ఆదేశం

మార్కాపురం (చైతన్యరథం): చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అధికారులను ఆదేశించారు. మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల్లో తీవ్ర వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు, చల్లని నీటి సౌకర్యం అందించేందుకు , ప్రజా కూడలి కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనిఎంపీడీవోలను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాన్ని ముందుంచుకుని ప్రతి ముఖ్య కేంద్రంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ఎండబారిన పడిన ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆయన సూచించారు.

# ఎల్లారెస్ జయవంతానికి పకడ్బందీ చర్యలు

## మున్సిపల్ కమిషనర్లతో నుడా చైర్మన్ కోటంరెడ్డి సమావేశం



నెల్లూరు (చైతన్యరథం): ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీంను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. అక్రమ లేఅవుట్లు, అనధికారిక భూములను చట్టబద్ధం చేయడానికి ఇదో మంచి అవకాశం అన్నారు.. నెల్లూరు కందుకూరు ఆత్మకూరు కావలి మున్సిపల్ కమిషనర్లతో కూడా కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైస్ చైర్మన్ మొగలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ మాట్లాడారు.. ఎల్‌ఆర్‌ఎస్ పై అవగాహన కల్పించేందుకు, దాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలన్నారు.. వార్డ్ ప్లానింగ్ అధికారులు కొత్తగా ఉండడంతో కొంతమేర జాప్యం జరుగుతోందని తన దృష్టికీ వచ్చిందని.. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విజయవంతంగా నిర్వహించాలని కోటంరెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కష్టపడితేనే ఈ పథకాన్ని విజయవంతం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్లతో పాటు నూడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 28 మందికి 8 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేశారు.

# మంత్రి పయ్యావుల చొరవతో వందేళ్లనాటి భూసమస్యలకు పరిష్కారం

అనంతపురం (చైతన్యరథం): వందేళ్ల భూసమస్యలకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిష్కారం చూపించారు. ఉరవకొండ మండల పరిధిలోని అమిద్యాల పంచాయతీలో ఉన్న మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించేందుకు మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి చేశారు. మంగళవారం అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు. ఉరవకొండ మండలం, అమిద్యాల పంచాయతీలో ఉన్న మూలగిరిపల్లి గ్రామ రైతులు వంశపారంపర్యంగా, పూర్వీకుల భూములను వందేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నా పట్టాదారులు పాసుపుస్తకాలు మాత్రం లేవని, ఆన్‌లైన్‌లో కూడా లేవని, భూసమస్యలకు పరిష్కారం చూపించాలని ఇంతకుముందు మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. ఈ విషయమై వెంటనే దృష్టి సారించి సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి మూలగిరిపల్లి గ్రామ రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపించేలా, వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీనిపై ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చేలా మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో పట్టాదారు పాస్ పుస్తకాలను సంబంధిత గ్రామ రైతులకు మంత్రి అందజేశారు. వందేళ్ళకిపైగా ఉన్న సమస్యను పరిష్కరించిన, తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేసేందుకు కృషిచేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కు మూలగిరిపల్లి గ్రామ రైతులు ఉమక్క, జయప్ప, ఈశ్వరయ్య, మల్లయ్య, వెంకటేశులు, బసన్న, మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.






రామగిరి మండలం, పెద్ద కొండాపురం పంచాయతీలో, రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# జగన్ ప్రభుత్వంలో చేనేత రంగం నిర్వీర్యం

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం (చైతన్యరథం): చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలు నేపథ్యంలో చేనేత కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ జరిగింది. ఎన్జీఓ హోంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సివిల్ సప్లై డైరెక్టర్ కొంకతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక చేనేతలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయన్నారు. హ్యాండ్ లూమ్స్ 200యూనిట్స్, పవర్ లూమ్స్ 500యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారన్నారు. 93వేల ంది హ్యాండ్ లూమ్ కార్మికులు, 11వేల మంది పవర్ లూమ్ కార్మికుల లబ్ధి చేకూరిందన్నారు. గతంలో చేనేతలకు పింఛన్లు ఇస్తే జగన్ 177జీఓ తీసుకొచ్చి నేతన్నల పింఛన్ పొందకుండా చేశారన్నారు. జీఓ రద్దు చేసి అర్హులకు పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. మంగళగిరిలో చేనేతలు ఎక్కువగా ఉన్నారువారి కష్టాలను మంత్రి నారా లోకేష్ స్వయంగా చూశారన్నారు. అందుకే వారికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారుచేనేతలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో టెక్స్ టైల్స్ పార్క్ తీసుకొస్తున్నారన్నారు. ధర్మవరంలో చేనేత క్లస్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చేనేతలకు ఇళ్ల నిర్మాణాల్లో 50వేలు రూపాయలు అదనంగా ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# సూర్యఘర్‌తో ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆర్థికాభివృద్ధి

## మంత్రి ఎస్ సవిత వెల్లడి



సోమందేపల్లి (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి సూర్యఘర్ మఫ్త్ బిజిలీ యోజన' పథకం కీలకంగా మారుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఌ జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండలం, సోమందేపల్లి ఎస్సీ కాలనీలో ఈ పథకం కింద ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ ప్యానెల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఆర్థికంగా బలపడే అవకాశముందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2514 మంది లబ్ధిదారులకు ఉచితంగా సోలార్ ప్యానెళ్ళు అందజేస్తామని, సోమందేపల్లి మండలంలో 600 మంది లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. సౌర విద్యుత్ వినియోగంతో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెరుగుతుందని, అదనంగా ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆదాయం జమ అవుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందేలా అధికారులు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు పూర్తిగా చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సబ్సిడీ వివరాలు, దరఖాస్తు విధానం, సాంకేతిక సహాయం వంటి అంశాలను గ్రామ స్థాయిలో స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే సోమందేపల్లి మండల కేంద్రంలో సుమారు రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, త్వరలో మిగిలిన పనులను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోసెస్, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.



పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన సుమారు 15 మందికి మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.6,18,416 ల విలువైన చెక్కులను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు మరోవైపు అభివృద్ధి పథకాలను అమలు చేస్తూనే, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ఒక ఆపద్బాంధవుడిగా ఇంటి పెద్ద కొడుకుగా సీఎం చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటున్నారని కొనియాడారు.

# మీడియాపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

## ఆంధ్రజ్యోతిపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి , మాజీ మంత్రిడాక్టర్ రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి (చైతన్యరథం): హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డిమాండ్ చేశారు. సంఘటనను ఆమె తీవ్రంగా ఖండించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు మంగళవారం మీడియా మీడియాతో మాట్లాడారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీ మూకలతో కలిసి దాడికి పాల్పడడం మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమే అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా ఎంతో నిబ్బరంగా ధైర్యంగా ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగడుతూ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని తెలిపారు. కొంత మంది రౌడీ మూకలను వెంటేసుకుని ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయం పైకి వెళ్లడం ప్రజాస్వామ్యంలో ఏ పార్టీకి మంచిది కాదన్నారు. ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడి చేసిన ఎంతటి వ్యక్తులైన వారిని గుర్తించి ప్రభుత్వం కఠినంగా శిక్షించేలా కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులకు, దాడులకు, ఒత్తిళ్లకు భయపడకుండా అక్షరమే ఆయుధంగా ప్రజా గళంగా నిలిచే ఆంధ్రజ్యోతి పత్రికను, చానల్‌ను ముందుకు తీసుకుపోతూ జర్నలిజంలో తనదైన ముద్రను వేసుకున్నారన్నారు. అలాంటి సంస్థ పై వైసీపీ నేతలు దాడికి పాల్పడితే భయపడతారనే ఇలాంటి దాడులకు దిగుతున్నారని పేర్కొన్నారు. రాజధాని అమరావతిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేకనే వైసిపి దాడులకు పాల్పడి తిరిగి మీడియా కార్యాలయాల వద్ద నిరసనలతో వైసీపీ డైవర్షన్ పొలిటిక్స్‌కు పాల్పడుతోందన్నారు.



## టీడీపీలోకి భారీగా చేరికలు : కండువా కప్పి ఆహ్వానించిన భూపేష్

జమ్మలమడుగు (చైతన్యరథం): కొండాపురం మండలం బెడుదూరు గ్రామంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి, కొండాపురం మండలం ఇంచార్జ్ శ్రీ చదిపిరాళ్ళ శివ నారాయణ రెడ్డి పర్యటించారు. ముందుగా గ్రామంలోని సుమారు 70 కుటుంబాలను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి చేయకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్దయ్య, గంగాధర, రామయ్య,పెద్ద ఓబులేసు, నారాయణస్వామి,నడిపి ఓబులేసు వెంకటేశు, లక్ష్మయ్య,పెద్దయ్య, శ్రీనివాసులు, దివాకర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# మావిగన్‌పై ప్రజల దృష్టి మరల్చేందుకే వైసీపీ కుట్రలు



అనంతపురం (చైతన్యరథం): అమరావతి శాశ్వత రాజధానిగా పార్లమెంటులోని ఉభయసభలు అంతా ఒక్కటై ఆమోదిస్తే వైఎస్ జగన్, అతని పార్టీ ఎంపీలు మాత్రం వ్యతిరేకించారు. పైగా జగన్ "మావిగన్" అంటూ అసందర్భ నినాదం తెరపైకి తేవడాన్ని గుడ్డిగా సమర్థించడం ఆ పార్టీ నేతలకు సరికాదని ఏబీఎన్ చానల్ లో ఎండీ రాధాకృష్ణ సూచించారు. దీంతో ఇదేదో పెద్ద తప్పు అన్నట్లు ఏబీఎన్ సంస్థలపై దాడులకు చేయడం వైసీపీ దుర్మార్గపు నైజాన్ని మళ్ళీ చూపిస్తోందని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపీఎస్ఆర్టీసి రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు ఘాటుగా స్పందించారు. మావిగన్ అంటేనే ప్రజలనుంచి వచ్చిన వ్యతిరేకతను గుర్తించిన జగన్ కు భయం పుట్టుకున్నట్టుంది. ఆదివారం అంతా నిద్రపోయిన జగన్.. సోమవారం మేల్కొని నేతలపై వత్తిడి తెచ్చి ఏదో అయిపోయినట్లుగా ప్రకటనలు ఇప్పించి, మంగళవారం దాడులకు ఉసిగొల్పారు. ఇలాంటి బెదిరింపులకు భయపడే తత్వం వేమూరి రాధాకృష్ణ, ఆయన సిబ్బందికి లేదన్నారు. సాక్షి పత్రిక ఛానల్‌కు యజమాని జగన్ స్వయంగా పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని, ఇలా తప్పుడు వార్తలు, కథనాలు ప్రచురణ, ప్రసారం చేస్తున్న సాక్షిని బాయ్ కాట్ చేయాలనీ తెలుగు ప్రజలకు పూల నాగరాజు పిలుపునిచ్చారు.



# అమరావతి నినాదాలతో మార్మోగిన మడకశిర

## బైకు ర్యాలీతో దుమ్ము రేపిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం జయహో అమరావతి నినాదాలతో మార్మోగాయి. భారీ బైకు ర్యాలీతో మడకశిర శాసనసభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెస్ దుమ్ము రేపారు. మడకశిర పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి రోళ్ల మండల కేంద్రం వరకు సుమారు 25కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించారు. రాజధాని అమరావతికి రాష్ట్రపతి ఆమోదముద్ర లభించి, చట్టబద్ధంగా రాష్ట్ర రాజధానిగా ఏర్పడడంతో జయహో అమరావతి.....జయజయహో అమరావతి అంటూ నినాదాలు చేశారు. 1,500 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెస్ రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాలనలో రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో రాష్ట్ర ప్రజలు అవమానకరంగా బతికితే, నేడు మా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు గర్వంగా....మా రాజధాని అమరావతి అనే విధంగా చేసింది. రాష్ట్ర ద్రోహిగా జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా మిగిలిపోతాడు. ఈ విషయాన్ని డైవర్షన్ చేసేందుకు జగన్మోహన్ రెడ్డి "మావిగన్" పేరుతో డ్రామాలు ఆడుతున్నాడన్నారు. జగన్ తెచ్చిన మావిగన్ పై వాస్తవాలు చెప్పి, దాని వెనుక ఉన్న కుట్ర కోణాలను బయటపెట్టినందుకు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంస్థపై వైసీపీ సైకో మూకా దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. జగన్మోహన్ రెడ్డి తల్లక్రిందులుగా తపస్సు చేసినా రాష్ట్ర చరిత్రలో మంచివాడు కాలేడన్నారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో చేసిన ద్రోహం క్షమించరానిదన్నారు. రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసేవిధంగా కుట్రలు, కుతంత్రాలు చేశాడు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తుంటే జగన్మోహన్ రెడ్డి చూసి ఓర్వలేకపోతున్నాడన్నారు. అందుకే తన వైసీపీ గ్యాంగ్‌తో అనవసర రాద్ధాంతం చేస్తున్నాడన్నారు. రాష్ట్రప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మే ప్రసక్తే లేదు. అమరావతి ఇకపై అన్ స్టాపబుల్ గా దూసుకుపోతుంది. రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు.

# పి4లో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం



- చంద్రబాబు విజన్ సాకారానికి చేయూత
- జమ్ములపాలెం స్కూలులో కంప్యూటర్ ల్యాబ్
- కోమటి జయరాం చేతుల మీదుగా ప్రారంభం
- డిజిటల్ విద్యలో కీలక అడుగు: ఎంపీ తెన్నేటి
- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు: ఎమ్మెల్యే నరేంద్రవర్మ

*(చైతన్యరథం ప్రతినిధి-అమరావతి)*

సమాజంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రవాసాంధ్రులు తమ వంతు చేయూత నివ్వాలని నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం పిలుపునిచ్చారు. డిజిటల్ విద్యను ప్రోత్సహించడంలో భాగంగా బాపట్ల నియోజకవర్గం చెరువు జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివంగత కమ్మ పుల్లయ్య చౌదరి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "సొంత లాభం కొంతమానుకు... పొరుగు వారికి తోడుపడవోయ్..." అన్న ప్రముఖ సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు మాటలను చంద్రబాబునాయుడు పి4 ద్వారా అమలుచేసి చూపుతున్నారన్నారు. సమాజంలో అట్టగున ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ఉన్నత స్థానాల్లో ఉన్న శ్రీమంతులు అండగా నిలిచేలా చంద్రబాబు రూపొందించిన పి4 కార్యక్రమం అద్భుతమైనదని, ఇది ఆయన దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. గతంలో చంద్రబాబు పిలుపుతో జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రవాసాంధ్రులు పెద్ద ఎత్తున సహాయ, సహకారాలు అందించారని తెలిపారు.

## సైన్స్ ల్యాబ్, హాకీ గ్రౌండ్ ఏర్పాటుచేస్తాం

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... 'గ్రామీణ ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ విద్య తీసుకు రావడానికి ఇది కీలక అడుగు. దీనివల్ల ఇక్కడ విద్యార్థులు భవిష్యత్తు నైపుణ్యాలను పొందగలుగుతారు. స్కూల్లో అధునాతన సైన్స్ ల్యాబ్, హాకీ గ్రౌండ్ ఏర్పాటుకు సహకారం అందిస్తా. ఇక్కడి విద్యార్థులు జాతీయ స్థాయిలో హాకీ ఆడారు. వారికి మంచి గ్రౌండ్ ఏర్పాటు చేస్తే విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తారు. ఇది ఒక స్కూలు మాత్రమే కాదు, మా ప్రాంత బిడ్డల భవిష్యత్తు. అత్యాధునిక డిజిటల్ విద్యతో విద్యార్థులు అత్యుత్తమ అవకాశాలు అందిపుచ్చుకునేలా చేస్తాం. గ్రామీణ విద్య బలోపేతం ద్వారా బలమైన సమాజాన్ని నిర్మిస్తాం' అన్నారు.

ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ... 'మన రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తోంది. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో రాజీపడకుండా ముందుకు సాగుతున్నాం. నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే వెనుకబడిపోయే ప్రమాదం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోవాలనే ఉద్దేశంతో ఈ కంప్యూటర్ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చాం' అన్నారు. కార్యక్రమంలో డీఈవో డి.శ్రీనివాస్, డాక్టర్ వి.వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడమే దాతల లక్ష్యం

మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర విద్యా రంగంలో చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. డిజిటల్ విద్యనందిస్తున్న స్కూళ్లలో 10వ తరగతి ఫలితాలు ప్రైవేట్ స్కూల్సును మించిపోయాయి. ఈ విషయాన్ని గమనించిన ప్రవాసాంధ్ర దాతలు కమ్మ విద్యాసాగర్ (ఎంటెక్), కమ్మ కీర్తి (ఎంఎస్), కమ్మ సుధాకర్ (ఎంటెక్), కమ్మ దివ్య (ఎంబీఏ, సీపీఏ) సమాజంలో శాశ్వత ప్రభావాన్ని చూపే డిజిటల్ విద్యకు తమ వంతు చేయూతనందించాలని నిర్ణయించారు. ఇందుకోసం తమ స్వస్థలమైన చెరువు జమ్ములపాలెం స్కూలులో డిజిటల్ ల్యాబ్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు వారు రూ.20లక్షలు వెచ్చించారు. జమ్ములపాలెం జడ్పీ హైస్కూల్లో 25 హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటర్లతో మోడరన్ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. వీటితో పాటు విద్యుత్, ఇంటర్నెట్, సౌకర్యవంతమైన సీట్లు కల్పించారు. విద్యార్థుల్లో కంప్యూటర్ నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు ఆన్‌లైన్ పాఠాలు, స్కిల్ ప్రోగ్రామ్‌లు ఉపయోగపడతాయి. ఇందుకోసం టీచర్, నిర్వహణ ఖర్చులను కూడా తామే భరిస్తామని దాతలు తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన, నాణ్యమైన నీటిని అందించేందుకు రక్షిత మంచినీటి ప్లాంటును అప్‌గ్రేడ్ చేశారు. స్కూల్లో చదివే 60 మంది పిల్లలకు సైకిళ్లను కూడా అందజేశారు. జమ్ములపాలెం జడ్పీ హైస్కూలును అధునాతన సౌకర్యాలు, అత్యుత్తమ విద్యా బోధనతో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని దాతలు చెప్పారు.

# స్వర్ణోత్సవ సంరంభం



## హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో

# వైభవంగా ఉగాది సంబరాలు

**హ్యూస్టన్, టెక్సాస్:** హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి (టీసీఏ) స్వర్ణోత్సవ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ నిర్వహించిన 'శ్రీపరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలు చారిత్రకంగా నిలిచాయి. "సంకల్పం బలమైతే సాధించలేనిది ఏదీ లేదు" అని నిరూపిస్తూ, కేవలం నాలుగు వారాల స్వల్ప వ్యవధిలోనే నూతన ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ భారీ స్థాయి ఈవెంట్‌ను అత్యంత క్రమశిక్షణతో, అద్భుతంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంది.

**మినీ కన్వెన్షన్‌ను తలపించిన జనసందోహం**

ఈ వేడుక ఒక సాధారణ పండుగలా కాకుండా భారీ కన్వెన్షన్‌ను తలపించింది. వెయ్యి మందికి పైగా హాజరైన ఈ వేడుకలో కనిపించిన ఉత్సాహం తెలుగు కమ్యూనిటీ ఐక్యతకు నిదర్శనం. రంగురంగుల షాపింగ్ స్టాల్స్, నోరూరించే ఆహారశాలల వద్ద క్యూలైన్లు సంస్థ ఎదుగుదలకు, సామర్థ్యానికి అద్దంపట్టాయి.

**సంగీత, సాంస్కృతిక వైభవం**

యువ గాయకులు అనిరుధ్ సుస్వరం, మనోజ్ఞ బెల్లంకొండ తమ గాత్ర మాధుర్యంతో సభికులను మంత్రముగ్ధులను చేశారు. వారి పాటలు అతిథుల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాయి.

**ఆధ్యాత్మిక రుచులు:** సంప్రదాయబద్ధంగా అందించిన ఉగాది పచ్చడి, శ్రీరామనవమి ప్రత్యేక పానకం, రుచికరమైన విందు భోజనం అతిథులకు మధురమైన అనుభూతి మిగిల్చాయి.

**గురువులకు గౌరవం-ఉగాది పురస్కారాలు**

సమాజ శ్రేయస్సు కోరే పెద్దలను, ముఖ్యంగా భావి తరాలకు భాషను నేర్పుతున్న 'తెలుగు బడి' ఉపాధ్యాయులను "ఉగాది పురస్కారం"తో గౌరవించుకోవడం ఈ వేడుకకే మకుటాయమానంగా నిలిచింది. వారి ఉనికి, శుభాకాంక్షలు టీసీఏ బృందంలో నూతన ఉత్తేజాన్ని నింపాయి.

ఈ అద్భుత వేడుకకు విచ్చేసిన ప్రముఖులు చిట్టెన్ రాజు, రవి తామిరిస, రాజశేఖర్ యలమంచిలి, రత్న పాప తమ అమూల్యమైన సందేశాలతో ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన టీసీఏ కార్యవర్గ బృందానికి, ట్రస్టీలకు కమ్యూనిటీ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.






వాషింగ్టన్ డీసీలో 18న

# 'క్యాట్స్' సంబరాలు

**వాషింగ్టన్ డీసీ:** రాజధాని ప్రాంతీయ తెలుగు సంఘం (Capitol Area Telugu Society-CATS) ఆధ్వర్యంలో ఈ నెల 18న అత్యంత వైభవంగా నిర్వహిం చతలపెట్టిన 'శ్రీపరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలకు అనూహ్య స్పందన లభించింది. ఇందుకోసం కేటాయించిన టికెట్ల బుకింగ్ గడువు అధికారికంగా ముగిసింది. నిర్దేశించిన సమయం కంటే ముందే టికెట్లన్నీ అమ్ముడుపోవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వాహకులు నిలిపివేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ఇంతటి భారీ స్థాయిలో స్పందించినందుకు తెలుగు కమ్యూనిటీకి 'క్యాట్స్' కార్యవర్గ బృందం కృతజ్ఞతలు తెలిపింది.




ఈ వేడుకలకు మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్ అరుణా మిల్లర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తుండటం విశేషం. గాయకుడు, సంగీత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ తన మ్యూజికల్ టీమ్‌తో కలిసి అందించే సంగీత విభావరి ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

వేదిక: వాట్కిన్స్ మిల్ హైస్కూల్, గెయిథర్స్‌బర్గ్, MD.

ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం, సాంస్కృతిక ప్రదర్శనలు, ఫ్యాషన్ షో. వేడుకకు విచ్చేసే వారందరికీ అత్యంత రుచికరమైన భోజన సౌకర్యం కల్పించనున్నారు.

టికెట్లు పొందిన వారు ఏప్రిల్ 18వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమయ్యే వేడుకకు సకాలంలో హాజరై ఉగాది సంబరాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.


# నవ్వుల 'మామిడన్న' అమెరికా యాత్ర

## 'డియర్ జెమ్ క్యారీ' టూరు షెడ్యూలు ఖరారు

## 17 ప్రధాన నగరాల్లో రాజశేఖర్ ప్రదర్శనలు

**యూఎస్ఏ:** ప్రముఖ స్టాండప్ కమెడియన్ రాజశేఖర్ మామిడన్న (RSM) తన సరికొత్త షో 'డియర్ జిమ్ క్యారీ'తో అమెరికా ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. స్టేజ్ అడ్డా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ భారీ యూఎస్ టూర్ 2026 ఏప్రిల్, మే నెలల్లో జరగనుంది.

ఏప్రిల్ 3న చికాగోలో ప్రారంభమైన పర్యటనలో భాగంగా చికాగో, న్యూజెర్సీ, బోస్టన్, అట్లాంటా, హ్యూస్టన్, డల్లాస్, లాస్ ఏంజిల్స్, బే ఏరియా వంటి మొత్తం 17 ప్రధాన నగరాల్లో రాజశేఖర్ తనదైన శైలి కామెడీతో అలరించనున్నారు.



ఇప్పటికే ఈ షోలకు సంబంధించిన టిక్కెట్ల విక్రయం StageAdda.comలో ప్రారంభం కావడంతో ప్రవాస భారతీయులు ఈ కామెడీ ఫీస్ట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

రాజశేఖర్ మామిడన్న తెలుగు స్టాండప్ కామెడీ ప్రపంచంలో ఒక విశిష్ట గుర్తింపు పొందిన కళాకారుడు. హైదరాబాద్‌కు చెందిన రాజశేఖర్ వృత్తిరీత్యా కంప్యూటర్ సైన్స్ ఇంజినీర్. అయితే తనలోని హాస్య చతురతను గుర్తించి కళాకారుడిగా ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం తెలుగులో స్టాండప్ కామెడీని ఒక గౌరవప్రదమైన స్థానానికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైనది.

రాజశేఖర్ కామెడీలో ప్రధాన బలం ఆయన పరిశీలన శక్తి. ప్రతిరోజూ మన ఇళ్లలో జరిగే చిన్నచిన్న సంఘటనలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కష్టాలు, మధ్య తరగతి కుటుంబాల మనస్తత్వాలను ఎంతో సహజంగా, వ్యంగ్యంగా చెప్పడం ఆయన శైలి. ఎక్కడా అసభ్యతకు తావులేకుండా కుటుంబం అంతా కలిసి చూసేలా ఆయన ప్రదర్శనలు ఉంటాయి. "మహాభారతం-ఒక కామెడీ పర్స్పెక్టివ్" వంటి షోలు ఆయనకు భారీ ప్రజాదరణను తెచ్చిపెట్టాయి.

అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రతిభ చాటిన రాజశేఖర్... అమెజాన్ ప్రైమ్ వీడియోలో సోలో స్పెషల్ కలిగి ఉన్న అతికొద్ది మంది తెలుగు కమెడియన్లలో ఒకరు. ఆయన రాసిన 'డియర్ జిమ్ క్యారీ' వంటి షోలు ప్రేక్షకులను నవ్వించడమే కాకుండా భావోద్వేగానికి గురిచేస్తాయి. కేవలం నవ్వులకే పరిమితం కాకుండా సమాజంలోని అంశాలను తనదైన శైలిలో విశ్లేషించే రాజశేఖర్ ఎంతోమంది యువ కళాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.


'మాటా' ఆధ్వర్యంలో మే 23న మిచిగాన్‌లో

# వాలీబాల్ టోర్నమెంటు

**మిచిగాన్:** మన అమెరికా తెలుగు సంఘం (మాటా) ఆధ్వర్యంలో క్రీడాభిమానుల కోసం వాలీబాల్ టోర్నమెంటు-2026' ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు.

**తేదీ, సమయం:** మే 23వ తేదీ ఉదయం 8 గంటలకు

**వేదిక:** SPARC Arena, 42775 9 Mile Rd, Novi, MI 48375.




**రిజిస్ట్రేషన్ ఫీజు:** $180

ఈ టోర్నమెంటులో పాల్గొనాలనుకునే జట్లు మే 21వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలి. పరిమిత స్లాట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల క్రీడాకారులు https://tinyurl.com/MATAVolleyBall లింక్ ద్వారా వెంటనే రిజిస్టర్ చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

**నిర్వాహక బృందం:**

ఈ క్రీడా సంబరాన్ని జయప్రదం చేసేందుకు మాటా ప్రతినిధులు మనోజ్ బతిని, సత్య మైనంపాటి, కో-చైర్ అముల్య రామన్నతో పాటు అక్షర గొల్లపల్లి, రాజ్ గుప్తా, లక్ష్మీ ప్రియ, అరవింద్ రెడ్డిగారి, భరత్ ఎరుకల కృషి చేస్తున్నారు.

జూన్ 19, 20 తేదీల్లో ఫిలడెల్ఫియాలో జరిగే 'మాటా 2వ మహాసభల' ప్రచారంలో భాగంగా ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. తెలుగు కమ్యూనిటీలో క్రీడా స్ఫూర్తి, ఐక్యత పెంపొందించేందుకు ఏర్పాటుచేసిన ఈ టోర్నమెంటులో పెద్ద ఎత్తున పాల్గొనాలని 'మాటా' కార్యవర్గ సభ్యుడు రమణ కిరణ్ దుగ్గిరాల (ప్రెసిడెంట్), ఇతర సభ్యులు కోరారు.

# దుబాయ్ వేదికగా... క్రీడా సంబరం

## తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా క్రికెట్ లీగ్ పోటీలు

**దుబాయ్:** దుబాయ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మల్ క్వైన్ వేదికగా క్రికెట్ లీగ్ పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ టోర్నీలో దుబాయ్‌తో పాటు వివిధ ఎమిరేట్స్ నుంచి వచ్చిన తెలుగు క్రికెట్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిభ చాటారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉగ్గిన దినేష్ తెలిపారు.

దుబాయ్ ప్రభుత్వ సంక్షేమ విభాగమైన కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు మసూద్ అల్ బలూషి, అబ్దుల్లా అల్ మన్సూరి, అబ్దుల్లా సామెల్ ఈ వేడుకకు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన ఈ పోటీలు అర్ధరాత్రి ఒంటి గంట వరకు ఉత్కంఠభరితంగా సాగాయి. క్రీడాకారులకు టీ-షర్టులను పంపిణీ చేసిన అనంతరం అతిథులు మాట్లాడుతూ... యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని తెలుగు వారు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలను, క్రీడా స్ఫూర్తిని కొనియాడారు.

'యూనికార్న్' సంస్థ సౌజన్యంతో ఈ టోర్నమెంటును టీ10 ఫార్మాట్లో నిర్వహించారు.

పాల్గొన్న జట్లు: మొత్తం 24.

మ్యాచ్‌ల వివరాలు: 5 నాకౌట్ దశల్లో 23.

నిర్వహణ: ఒకే సమయంలో ఆరు క్రీడా మైదానాల్లో నిర్వహించడం విశేషం. మొదటి దశలో 12, రెండో దశలో 6, మూడో దశలో 3 మ్యాచ్‌లు నిర్వహించారు.

ఆంధ్రా వారియర్స్ జట్టు అత్యధిక రన్ రేట్ సాధించి నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించగా,



ప్రీ-ఫైనల్‌లో విజయం సాధించిన DGA రాయల్స్ ఫైనల్ చేరింది.

విజేతలు వీరే:

చాంపియన్: డీజీఏ రాయల్స్ (దుబాయ్)

రన్నరప్: ఆంధ్రా వారియర్స్

సెకండ్ రన్నరప్: కిరాక్ తెలుగు బాయ్స్

వ్యక్తిగత పురస్కారాలు:

మ్యాన్ ఆఫ్ ది ఫైనల్: అనిల్ (డీజీఏ రాయల్స్)

మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్: జంగ్లీ (కిరాక్ తెలుగు బాయ్స్)

బెస్ట్ బ్యాట్స్‌మన్: జంగ్లీ (కిరాక్ తెలుగు బాయ్స్)

బెస్ట్ బౌలర్: రాజు యాదవ్ (కిరాక్ తెలుగు బాయ్స్)

బెస్ట్ ఫీల్డర్: రమాకాంత్ డీజీటీ రాయల్స్

ఈ కార్యక్రమానికి REITZ Middle East, Diamond Land Properties సంస్థలు అండగా నిలిచాయి. తెలుగు అసోసియేషన్ పక్షాన రాజీవ్ చింతకాయల, నెల్సన్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. అసోసియేషన్ చైర్మన్ మసీవుద్దీన్, వైస్ చైర్మన్ సుదర్శన్, కల్చరల్ డైరెక్టర్ శ్రీధర్, మార్కెటింగ్ డైరెక్టర్ అంబేద్కర్, లత ఉష, తౌఫీక్, మోహన కృష్ణ తదితరులు ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించినట్లు దినేష్ పేర్కొన్నారు.

దుబాయ్ ప్రభుత్వం గుర్తించిన ఏకైక తెలుగు ప్రవాసీ సంఘంగా తెలుగు సంస్కృతిని, కళలను ప్రోత్సహించడంతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు.







# వసుధైక కుటుంబాన్ని విశ్వసిస్తాం



### భాజపా 47వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని మోదీ

వసుధైక కుటుంబం అనేదాన్ని భాజపా విశ్వసిస్తుందని, యుద్ధ సమయంలోనూ అదే వర్తిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. అన్ని దేశాలకు సమదూరం పాటించే విధానం కొన్నాళ్లు అమలైనా ఇప్పుడు మాత్రం ప్రతి దేశంతో సన్నిహిత సంబంధాలు ఉండేలా ముందుకు వెళ్తున్నామని వివరించారు. పాతికేళ్లుగా మనుగడ సాగిస్తున్న ఎన్డీయే కూటమి ఒక్కటే ప్రజల కోసం, దేశ ప్రయోజనాల కోసం పాటుపడుతున్న సంకీర్ణమని చెప్పారు. భాజపా 47వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పార్టీ కార్యకర్తల్ని ఉద్దేశించి ఆయన వర్చువల్ ప్రసంగించారు. తొలుత 'ఎక్స్' వేదికగానూ పార్టీ కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక. ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అనేవి రెండూ భాజపా ఇంకా పూర్తి చేయాల్సిన ఎజెండాలో ఉన్నాయని, వాటిపై సానుకూలంగా ముందడుగులు పడుతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. తమ మిషన్ కొనసాగుతోందని, పెండింగులోని రెండు అంశాలపై చర్చిస్తూ.. చెప్పుకోదగ్గ పురోగతి సాధించామని చెప్పారు. "మహిళా రిజర్వేషన్ల కోసం తొలిసారిగా 1994లో భాజపాయే ప్రస్తావించింది. చట్టసభల్లో 33 శాతం సీట్లను మహిళలకు కేటాయించేందుకు ప్రస్తుత సర్కారు పూర్తిగా కట్టుబడి ఉంది. 2029 సార్వత్రిక ఎన్నికల నుంచే దీన్ని అమలు చేయాలనుకుంటున్నాం. కాంగ్రెస్ హయాంలో భాజపా కార్యకర్తలు ఎమర్జెన్సీ సమయంలో, ఆ తర్వాత అనేక రకాల అణచివేతను ఎదుర్కొన్నారు. చాలామంది ప్రాణత్యాగం చేశారు. హింస ఒక రాజకీయ సంస్కృతిగా మారిన పశ్చిమబెంగాల్, కేరళల్లో ఇది ఇంకా ఎక్కువ" అని ప్రధాని తెలిపారు.



# బెంగాల్‌పై కన్నేస్తే పాక్ తునాతునకలే

### ఇస్లామాబాద్‌కు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ హెచ్చరిక

పాకిస్థాన్ భారత్ రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు.

# భారత్ అక్రమ చొరబాట్లకు అడ్డా కాదు



### కేంద్రహోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో ఆయా రాష్ట్రాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా అస్సాంలోని బరాక్ లోయలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్రమ చొరబాటుదారుల ప్రస్తావన తీసుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది భాజపా వల్లే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వస్తేనే ఇవన్నీ జరుగుతాయన్నారు. బరాక్ లోయలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు. దీంతో ఆయన బెంగాల్ లో అక్రమచొరబాటుదారుల అంశాన్ని పేర్కొనడం గమనార్హం. "పౌరసత్వ సవరణ చట్టం ప్రకారం గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదని తెలిసే ఆ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. రెడ్ కార్పెట్ వేసి మరీ అక్రమ చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోంది. భారత్ ధర్మసత్రం కాదు. అక్రమ చొరబాటుదారులకు ఇక్కడ స్థానం లేదు. ఒక్కసారి భాజపా అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది. బెంగాల్లో ఉన్న చొరబాటుదారులను తిరిగి వారి దేశాలకు వెళ్లగొడతాం" అని అమిత్ షా పేర్కొన్నారు. "కాంగ్రెస్ నేతలకు అసలు ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశం ఉండదు. నిరసనకారులను మెచ్చుకుంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ పార్టీ. ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు" అని పేర్కొన్నారు.

# యుద్ధ ప్రభావంతో పదివేల ఫ్లైట్ల రద్దు

### పైలట్ల డీటీఎల్ సడలించిన డీజీసీఏ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ నుంచి ఆ ప్రాంతానికి వెళ్లే విమాన సర్వీసులను దేశీయ విమానయాన సంస్థలు రద్దు చేస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 10 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పశ్చిమాసియాకు భారత్ నుంచి రోజుకు 300 నుంచి 350 వరకు విమాన సర్వీసులు నడుస్తుంటాయి. ఘర్షణల కారణంగా ఆ సంఖ్య 80–90కి పడిపోయిందని పేర్కొంది. మరోవైపు.. సుదూర విమాన ప్రయాణాలకు సంబంధించి పైలట్ల ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్‌'ను డీజీసీఏ తాత్కాలికంగా సడలించింది. విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకే ఈ నిర్ణయమని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



# కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఇంటికి పోలీసులు

### తనపై తప్పుడు ఆరోపణలు చేశారని అస్సాం సీఎం సతీమణి ఫిర్యాదు



అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సతీమణికి 3 దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్లో వెల్లడించకుండా దాచి పెట్టారని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హిమంత సతీమణి రిణికి భూయాన్, పవన్ ఖేడాపై కేసు పెట్టారు. దీంతో అస్సాం పోలీసుల బృందం నేడు ఢిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లారు. వారు ఆయనను అదుపులోకి తీసుకొని విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు పవన్ ఖేడా నివాసానికి వెళ్లేటప్పటికి ఆయన అక్కడ లేకపోవడంతో వారు ఆయనకోసం ఎదురుచూస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పవన్ ఖేడా తనపై తప్పుడు ఆరోపణలు చేశారని హిమంత సతీమణి రిణికి భూయాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. భారత్ ఎటువంటి ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని కానీ తనకు మూడు పాస్‌పోర్టులు ఉన్నాయని కాంగ్రెస్ నేత నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న సమయంలో తమ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కాంగ్రెస్ నేతలు ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.



# సంప్రదాయాలకు అనుగుణంగానే ఆంక్షలు

### మహిళలపై ఎలాంటి వివక్ష లేదని ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ వివరణ

శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈ మేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది."ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే ఈ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదు. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు (స్త్రీ, పురుషులు ఇద్దరూ) స్వామిని పూజిస్తున్నారు" అని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10–50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది.

చైతన్యరథం

# ఇరాన్‌కు ఇక కాళరాత్రే

### ఆ దేశపు నాగరికత నేటితో అంతం - ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ మళ్లీ హెచ్చరికలు





అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దానివల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు. మరికొన్ని గంటల్లో ఇరాన్ హార్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని వంతెనలు, విద్యుత్కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.

**50 లక్ష్యాలపై దాడులు..**

ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్టు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్టు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్టు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి.

**ఖర్గ్‌పై మళ్లీ మళ్లీ దాడులు**

ఇరాన్ ఆర్థిక కిరీటమైన ఖర్గ్ ఐలాండ్‌పై మరోసారి దాడులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ ఖర్గ్‌తోపాటు ఆ దేశంలోని రహదారులు, రైల్వే వంతెనలపై భారీ దాడులు చోటుచేసుకున్నాయి. ద్వీపంలోని మిలిటరీ టార్గెట్లపైనా అమెరికా- ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. మార్చినెలలో కూడా అమెరికా ఓసారి ఈ ప్రాంతంలో దాడులు చేసింది.

పర్షియన్ గల్ఫ్ ఖర్గ్ ఒక చిన్న ద్వీపం. ఇరాన్ తీరానికి 25-30 కి.మీ దూరంలో ఉండే ఇది.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకం. ఇరాన్ తమ చమురు ఎగుమతుల్లో 90 శాతం ఇక్కడినుంచే నిర్వహిస్తోంది. 1986 నుంచి ఇక్కడ విదేశీ పెట్టుబడులు పెరగడంతో.. ఇరాన్ ఇంధన ఎగుమతులకు కీలకంగా మారింది. కాగా.. హార్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. ఆ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు అగ్రరాజ్యం భారీగా బలగాలను మోహరించింది కూడా. అమెరికా భూతలదాడులకు దిగొచ్చన్న అంచనాలున్నాయి. వాటిని తిప్పికొట్టేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది.

**మా సహనం నశించింది: ఇరాన్**

తాజా దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్-అమెరికాకు ఇరాన్ హెచ్చరికలు చేసింది. ఇన్నాళ్లు యుద్ధం ముగింపు గురించి ఓపికతో ఎదురు చూశామని.. ఇక తమ సహనం నశించిందని ఐఆర్జీసీ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ సహా వాటి మిత్ర దేశాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. ఆయా దేశాలలోని మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని.. చమురు, గ్యాస్ సరఫరాలకు ఏళ్ల తరబడి అంతరాయం కలిగిస్తామని హెచ్చరించింది.

# ఇస్తాంబుల్‌లో ఇజ్రాయెల్ ఎంబసీకి థ్రెట్!

**- దాడికి ప్రయత్నించిన దుండగులు..**

**- పోలీస్ కాల్పుల్లో ముగ్గురు దుర్మరణం**



టర్కీలోని ప్రధాన పట్టణమైన ఇస్తాంబుల్‌లోని ఇజ్రాయెల్ ఎంబసీ వద్ద మంగళవారం దాడి జరిగింది. ముగ్గురు దుండగులు దాడికి యత్నించగా, వారిని అక్కడి భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో జరిగింది. స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇస్తాంబుల్‌లోని ఒక బిల్డింగులో ఏడవ ఫ్లోర్‌లో ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఉంటుంది. ఈ బిల్డింగ్ దగ్గర్లోనే దుండగులు దాడికి యత్నించారు. కారులో ఆయుధాలతో వచ్చిన ముగ్గురు దుండగులు వచ్చిన వెంటనే అక్కడివారిపై కాల్పులు ప్రారంభించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, దుండగులపై ఎదురు కాల్పులు ప్రారంభించారు. ఈ ఘటనలో ముగ్గురు దుండగులు మరణించారు. ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. అయితే, ఘటన జరిగిన సమయంలో ఇజ్రాయెల్ రాయబార కార్యాలయంలో ఇజ్రాయెల్ సిబ్బంది ఎవరూ లేరు. ఇక్కడేకాదు, టర్కీ రాజధాని అంకారాలోని రాయబార కార్యాలయంలో కూడా ఇజ్రాయెల్ సిబ్బంది ఎవరూ లేరు. టర్కీ సిబ్బంది మాత్రమే ఇక్కడ పని చేస్తున్నారు. ఇక, తాజా దాడి జరిగిన ప్రాంతం బాగా రద్దీగా ఉంటుంది. ఇక్కడ అనేక వ్యాపార, వాణిజ్య సముదాయాలు, నివాస స్థలాలు కూడా ఉంటాయి. వందలమంది ఈ ప్రాంతంలో ఉన్నారు. ఇలాంటిచోట దాడి జరగడం స్థానికంగా సంచలనం రేపింది. ఈ దాడికి గల కారణాలు తెలియరాలేదు. టర్కీ ప్రతిష్టను దెబ్బతీయడమే వారి లక్ష్యమై ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ దాడి ఘటనపై ఇజ్రాయెల్ స్పందించింది. తీవ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తున్నట్లు ప్రకటించింది. దాడి ఘటనపై వెంటనే స్పందించిన టర్కీ భద్రతా దళాలకు ఇజ్రాయెల్ ధన్యవాదాలు తెలిపింది. ఈ ఘటనపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.



# యుద్ధానికి తరలిరండి

**- ఇరాన్ బాలలకు ఐఆర్జీసీ పిలుపు**

ఇరాన్‌తో అమెరికా యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండంతో -టెహ్రాన్ భారీగా సైనిక సమీకరణ చేపడుతోంది. ఈ క్రమంలోనే దేశం కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను సరిహద్దులకు పంపాలంటూ ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ పిలుపునిచ్చింది. యుద్ధ భూమిలో నిలబడినప్పుడే వారు యోధులుగా ఎదుగుతారని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ టెలివిజన్‌లో బహిరంగ ప్రకటన చేసింది. రాత్రి సమయాల్లో దేశంలోని చెక్ పాయింట్లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద కాపలా కాయడానికి వీరిని మోహరించనున్నట్టు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువు ముగింపునకు కొన్ని గంటలముందు ఐఆర్‌జీసీ ఈ ప్రకటన చేయడం గమనార్హం.మరోవైపు ఐఆర్జీసీ అనుబంధ సంస్థ పిల్లలను సైన్యంలోకి చేర్చుకుంటున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆసక్తి ఉన్న యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు ఇప్పటికే పలువురు మైనర్లను ఇరాన్ యుద్ధరంగంలోకి దించుతున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. గత నెలలో టెహ్రాన్‌లోని ఒక చెక్‌పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తుండగా 11ఏళ్ల బాలుడు మరణించినట్టు తెలిపాయి.



# ప్రాణ త్యాగానికీ సిద్ధం

**దేశ రక్షణ విషయంలో వెనక్కి తగ్గేది లేదు: పెజిష్కియాన్**

హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా విధించిన డెడ్‌లైన్ సమీపిస్తున్న సమయంలో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధంలో ప్రాణాలను త్యాగం చేయడానికి తనతో సహా ఇరాన్ పౌరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్టు తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానన్నారు. ఏదేమైనా పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్ పెట్టారు. మరికొన్ని గంటల్లో ఇరాన్ హార్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని అనేక స్థావరాలు, మౌలిక సదుపాయాలను లక్ష్యం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈసారి ఎటువంటి డెడ్‌లైన్ పొడిగింపులు ఉండబోవని తేల్చిచెప్పారు. ఇరాన్‌ను తమ బలగాలు ఒక్కరాత్రిలో తుడిచి పెట్టేయగలవని.. ఆ రాత్రి మంగళవారం రాత్రే కావొచ్చనీ హెచ్చరించారు. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలకు, తాత్కాలిక ఒప్పందాలకు అంగీకరించబోమని ఇరాన్ స్పష్టం చేసింది. దీంతో యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందో అని పశ్చిమాసియా దేశాల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ప్రాణ త్యాగానికి కూడా సిద్ధమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటన చేయడం మరింత ఆందోళనకరంగా మారింది.



# రైళ్లకు దూరంగా ఉండండి

**ఇరాన్ ప్రజలకు ఇజ్రాయెల్ హెచ్చరిక**

పశ్చిమాసియాలో యుద్ధం రోజురోజుకీ తీవ్రమవుతోంది. ఈ క్రమంలో ఇరాన్‌లోని రైళ్ల రాకపోకలే లక్ష్యంగా దాడులు చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. తాజాగా ఇరాన్ ప్రజలను హెచ్చరిస్తూ.. ఇజ్రాయెల్ సైన్యం జారీ చేసిన హెచ్చరికలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. రానున్న 12 గంటలపాటు రైలు ప్రయాణాలకు, రైలు మార్గాలకు సమీపంలో ఉండే ప్రజలు అక్కడినుంచి దూరంగా వెళ్లిపోవాలని సూచించింది. అధికారిక పర్షియన్ భాష 'ఎక్స్' ఖాతాలో ఐడీఎఫ్ ఈమేరకు పోస్టు పెట్టింది. ఇరాన్ ప్రజలను ఉద్దేశిస్తూ.. 'మీ భద్రత దృష్ట్యా ఇప్పటినుంచి రాత్రి 9 గంటల వరకు (ఇరాన్ కాలమానం ప్రకారం) దేశవ్యాప్తంగా ఉన్న రైళ్ల మార్గాలకు దూరంగా ఉండండి. రైలు ప్రయాణాలు మానుకోవాలని కోరుతున్నాం. ఒకవేళ మీరు అక్కడ ఉంటే.. అది మీ ప్రాణాలకు ప్రమాదం కావొచ్చు' అని రాసుకొచ్చింది. దీన్ని అత్యవసర హెచ్చరికగా పేర్కొంది. ఏయే ప్రాంతాల్లోని రైల్వే మార్గాలు అనే విషయాన్ని ఇజ్రాయెల్ స్పష్టంగా వెల్లడించలేదు. కాగా.. ఈ హెచ్చరికలపై ఇరాన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

# ఆసియా బాక్సింగ్..
# ఫైనల్స్‌లో ప్రీతి, ప్రియ, అరుంధతి



ఉలాన్‌బాటర్ (మంగోలియా): భారత మహిళా బాక్సర్లు ప్రీతీ పవార్ (54 కిలోలు), ప్రియ (60 కిలోలు), అరుంధతి (70 కిలోలు) ఆసియా చాంపియన్‌షిప్స్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. పూజారాణి (80 కిలోలు), అంకుషిత (65 కిలోలు) బోరో కాంస్య పతకాలు గెలుపొందారు. సోమవారం జరిగిన సెమీఫైనల్స్‌లో ప్రీతి 5-0తో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఎజీ ఇమ్ (కొరియా)పై, ప్రియ 5-0తో స్థానిక బాక్సర్ నమూన్ మోంఖోర్‌పై, అరుంధతి 4-1తో ఒయిషా (ఉజ్బెకిస్థాన్)పై గెలిచారు.

**నిఖత్‌కు నిరాశ**

తెలుగమ్మాయి నిఖత్ జరీన్‌కు సెమీఫైనల్లో చుక్కెదురైంది. 51కి. విభాగంలో చైనా బాక్సర్, ఒలింపిక్ పతక విజేత ఉ యు 5-0తో నిఖత్‌కు షాకిచ్చింది. 75 కిలోల సెమీస్‌లో లవ్లీనా బోర్గొహైన్ 0-5తో అజీజా జొకిరోవా (ఉజ్బెకిస్థాన్) చేతిలో ఓటమి చవిచూసింది. అంకుషిత 0-3తో నీన్ చిన్ చెన్ (తైపీ) చేతిలో, పూజారాణి 0-5తో నదెజ్డా ర్యాబెట్స్ (కజకిస్థాన్) చేతిలో పరాజయం పాలై కాంస్యాలతో సరిపెట్టుకున్నారు.

# సాత్విక్ జోడీ అవుట్

**బరిలో సింధు, లక్ష్యసేన్ - నేటి నుంచి ఆసియా బ్యాడ్మింటన్**



నింగ్‌బో (చైనా): ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్ నుంచి భారత ఏస్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి తప్పుకొన్నారు. సాత్విక్ భుజం నొప్పితో బాధపడుతున్నట్లు కోచ్ తెలిపాడు. కాగా, ఆల్ ఇంగ్లండ్ ఫైనల్లో ఓడిన లక్ష్యసేన్.. మంగళవారం నుంచి జరిగే టోర్నీలో టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగనున్నాడు. మహిళల్లో పీవీ సింధు, ఉన్నతి హుడా, తన్వీ శర్మ, మాళవిక బన్సోడ్ బరిలో నిలవనున్నారు. పురుషుల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, ఆయుష్ శెట్టి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. డబుల్స్‌లో హరిహరన్-ఎంఆర్ అర్జున్, కృష్ణమూర్తి రాయ్-సాయి ప్రతీక్, ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్, అశ్విని-శిఖా గౌతమ్, ప్రియ-శ్రుతి, మిక్స్‌డ్‌లో రోహన్ కపూర్-రుత్విక శివాని, ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీలు ఆడనున్నాయి.

# ఐపీఎల్ వల్ల కెరీర్ నాశనమైంది..

**ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ వల్ల తన కెరీర్ నాశనమైందంటూ ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఓ యూట్యూబర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పీటర్సన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌లో పాల్గొనడంపై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు అధికారులతో తలెత్తిన వివాదం కారణంగా తన అంతర్జాతీయ కెరీర్ అర్థాంతరంగా ముగిసిపోయిందని కెవిన్ పీటర్సన్ ఆరోపించాడు. '2008లో ఐపీఎల్ అభివృద్ధి చెందుతున్న సమయంలో, ఇంగ్లండ్ బోర్డు మమ్మల్ని ఈ లీగ్‌లో ఆడేందుకు అనుమతించలేదు. కానీ అప్పట్లో ఈసీబీ నిర్ణయానికి నేను వ్యతిరేకంగా గళం విప్పాను. ఈ క్రమంలో ఈసీబీ అధికారులతో విభేదాలు తలెత్తాయి. అప్పట్లో బోర్డులోని ప్రతి ఒక్కరూ నాకు వ్యతిరేకంగా మారారు. అలా ఐపీఎల్ కోసం నా కెరీర్‌ను కోల్పోయాను' అని తెలిపాడు.' నిజానికి నేను ఇంగ్లండ్ తరఫున 150 నుంచి 160 టెస్టులు ఆడి 12 నుంచి 13 వేల పరుగులు చేసి ఉండాల్సింది. ఇంగ్లండ్ బోర్డుతో విభేదాల కారణంగా అది సాధ్యం కాలేదు. ఇప్పుడు ఆ గతాన్ని తవ్వుకోవడం నాకు ఇష్టం లేదు. ప్రస్తుతం నేను చాలా ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతు న్నా. ఆనాడు నేను పడ్డ ఇబ్బందుల వల్లే ఇంగ్లండ్ ఆటగాళ్లు ఇవాళ స్వేచ్ఛగా ఐపీఎల్ సహా ఇతర ప్రైవేట్ లీగ్‌లో ఆడుతున్నా రు. ఇటీవల జోస్ బట్లర్ నన్ను ఇంటర్వ్యూ చేసినప్పుడు ఈ విషయమై నాకు కృజ్ఞతలు కూడా చెప్పాడు. నేను చేసిన పోరాటం వల్లే ఇప్పుడు మా ఆటగాళ్లంతా ఐపీఎల్ ఫలాలను అనుభవిస్తు న్నారు' అని పీటర్సన్ చెప్పుకొచ్చాడు. ఇక పీటర్సన్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే... ఐపీఎల్ 2009 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున తొలిసారి బరిలోకి దిగాడు. 2011లో డెక్కన్ చార్జర్స్‌కు, 2012 సీజన్‌కు ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు పీటర్సన్ ప్రాతి నిధ్యం వహించాడు. అతను 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మెంటర్‌గా కూడా నియమితుడయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో పీటర్సన్ ఇంగ్లీష్ జట్టు తరఫున 104 టెస్టులు, 136 వన్డేలు, 37 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 2010లో ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ జట్టులో పీటర్సన్ సభ్యుడిగా ఉన్నాడు.

# సినీ నటితో అర్ష్‌దీప్ ప్రేమాయణం!





సినీ, క్రీడా రంగాలకు చెందిన వారి ప్రేమలు, డేటింగ్స్ వంటి వాటి గురించి తరచూ వార్తలు వస్తూనే ఉంటాయి. వీటిల్లో కొన్ని నిజం కాగా.. మరికొన్ని పుకార్లుగా మిలిగిపోతుం టాయి. తాజాగా.. టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రేమలో మునిగి తేలుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అర్ష్‌దీప్ ఇటీవలే తన స్నాప్‌చాట్ అకౌంట్‌లో ఓ యువతితో చేతులు పట్టుకుని ఉన్న ఫొటోను షేర్ చేశాడు. అందులో ఆమె ముఖం కనిపించకపోయినప్పటికీ, నెట్టిజన్లు ఓ చిన్న క్లూ ద్వారా ఆమె ఎవరో కనిపెట్టేశారు. ఫలానా నటి అంటూ నెటిజన్లే వివరాలు చెప్పేస్తున్నారు. అర్ష్‌దీప్ పట్టుకున్న ఆ అమ్మాయి చేతిపై ఒక ప్రత్యేకమైన టాటూ ఉంది. పంజాబ్‌కు చెందిన మోడల్, నటి సమ్రీన్ కౌర్ చేతిపై కూడా సరిగ్గా అదే టాటూ ఉంటుంది. దీంతో అర్ష్‌దీప్ చేయి పట్టుకున్న అమ్మాయి ఆమెనేనని, వారిద్ద రూ లవ్‌లో ఉన్నట్లు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల ముల్లన్‌పూర్‌లో జరిగిన పంజాబ్ కింగ్స్ మ్యాచ్ సందర్భంగా సమ్రీన్ పీబీకేఎస్ జెర్సీ ధరించి ఉన్న ఫొటోను తన ఇన్‌స్టా గ్రామ్‌లో షేర్ చేయడంతో ఈ వదంతులకు మరింత బలాన్ని చేకూర్చినట్లయింది. పంజాబ్‌కు చెందిన సమ్రీన్(26).. పుణేలోని సింబయాసిస్ కాలేజీలో చదువుకుంది. అనేక పంజాబీ మ్యూజిక్ వీడియోలు, ఓటీటీ చిత్రాలలో నటిం చిన ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 4 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. '83' అనే బాలీవుడ్ మూవీలో కూడా ఆమె నటించిం ది. 2018 మిస్ ఇండియా పోటీల్లో ఫైనలిస్ట్‌గా నిలిచింది. మరోవైపు ప్రస్తుతం వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంపై ఇటు అర్ష్‌దీప్ కానీ, అటు సమ్రీన్ కానీ స్పందించలేదు. అయినప్ప టికీ వీరిద్దరి మధ్య ఏదో విషయం ఉందన్న వార్త మాత్రం నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది.

# ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అరెస్ట్



ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ వివాదంలో చిక్కుకున్నాడు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులో సిడ్నీ పోలీ సులు అతడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వార్త సంచలనంగా మారింది. సిడ్నీలోని మారౌబ్రా ప్రాంతంలో న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ర్యాండమ్ బ్రీత్ టెస్టింగ్ నిర్వహించారు. దాన్ని గమనించిన వార్నర్ తన వాహనాన్ని చెక్ పోస్ట్‌కు ముందే పార్క్ చేశాడు. దీంతో అనుమానం వచ్చిన అధికారులు వార్నర్ దగ్గరకు వెళ్లి బ్రీత్ అనలైజర్‌తో టెస్ట్ చేశారు. ఇందులో అతడు పరిమితికి మించి మద్యం తాగినట్లు తేలడంతో అదుపులోకి తీసుకున్నట్లు ఆస్ట్రేలియా మీడియా కథనాలు వెల్లడించాయి. పోలీస్ స్టేషన్‌లో చేసిన పరీక్షలో వార్నర్ రక్తంలో ఆల్కహాల్ స్థాయి 0.104గా నమోదైంది. ఇది ఆస్ట్రేలియాలో అనుమతించిన పరిమితికి రెండింతలు ఎక్కువగా ఉండటంతో, కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం బెయిల్‌పై విడిచిపెట్టారు. వచ్చే నెల కోర్టులో హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా వార్నర్ ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ లీగ్‌లో ఆడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన పీఎస్‌ఎల్‌లో అతని భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు కరాచీ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే వ్యక్తిగత కారణాలతో తాత్కాలికంగా ఆస్ట్రేలియాకు వెళ్లిన సమయంలో ఈ సంఘటన జరిగింది. కాగా వార్నర్ మళ్లీ పాక్‌కి వెళ్తాడా? లేదా? అనేది సందేహంగా మారింది.

# ఓటములకు బౌలర్లను నిందిచొద్దు: క్లాసెన్



ఐపీఎల్ 2026 సీజన్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనబర్చడం లేదు. విధ్వంసకర బ్యాటర్లు ఉన్నప్పటికీ జట్టుకు ఓటములు తప్పట్లేదు. ఆడిన మూడు మ్యాచుల్లో రెండు ఓడి కేవలం ఒక్కటే మ్యాచ్ గెలిచిన సంగతి తెలిసిందే. ప్రధాన పేసర్ ప్యాట్ కమిన్స్ లేకపోవడం జట్టుకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో బౌలింగ్ విభాగం బలహీనంగా ఉందంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఎస్‌ఆర్‌హెచ్ స్టార్ ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్ ఘాటుగా స్పందిం చాడు. జట్టు బౌలింగ్‌పై వస్తోన్న విమర్శలను ఖండించాడు. 'ఆడిన మూడు మ్యాచ్‌ల్లో మేము దాదాపు 40 పరుగులు తక్కువ చేశాం. బ్యాటింగ్ ఇంకా చాలా మెరుగుపరుచుకోవాలి. ఒక టీమ్ లో కమిన్స్ లాంటి ఆటగాడు లేకపోవడం పెద్ద లోటే. కానీ ఓటములకు బౌలర్లను మాత్రమే కారణంగా చూపించడం సరైంది కాదు. ఓటములకు బ్యాటర్లే బాధ్యత వహించాలి. మా బ్యాటింగ్ యూనిట్ లక్ష్యం స్పష్టంగా ఉంది. ప్రతి మ్యాచ్‌లో కనీసం 220-230 పరుగులు చేయాలని నిర్ణయించాం. భారీ స్కోర్లు సాధిస్తేనే బౌలర్లకు మ్యాచ్‌ను కాపాడే అవకాశం ఉంటుంది. బౌలర్లు అనుభవం లేని వారంటూ విమర్శించడం సులభం. కానీ మేమే 20-30 పరుగులు తక్కువ చేశాం. మేము మా పని సరిగ్గా చేస్తే బౌలర్లపై ఒత్తిడి తగ్గుతుంది' అని క్లాసెన్ స్పష్టం చేశాడు.

# ఇష్క్ సిర్ఫ్ ఏక్ బార్ హోతా హై..



బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్, టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే కలిసి దిగిన బ్యూటిఫుల్ ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నది ఒడ్డున, ఇసుక తిన్నెలపై పూజాను ఒడిలో కూర్చోబెట్టుకుని వరుణ్ ఇచ్చిన ఫోజు ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ పిక్‌లో ఇద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా వర్కవుటైందని, బాలీవుడ్‌కి ఒక కొత్త క్యూట్ పెయిర్ దొరికేసిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఈ ఫోటోను వరుణ్ ధావన్, పూజా హెగ్డే తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో ఉమ్మడిగా షేర్ చేశారు. దీనికి "ఇష్క్ సిర్ఫ్ ఏక్ బార్ హోతా హై" (ప్రేమ ఒక్కసారే పుడుతుంది) అనే క్యాప్షన్ జత చేశారు. నిమిషాల వ్యవధిలోనే ఈ పోస్ట్‌కు వేలల్లో లైక్స్, కామెంట్స్ వచ్చి పడుతున్నాయి. హార్ట్ ఎమోజీలతో ఫ్యాన్స్ కామెంట్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ఇంతకీ వీళ్లిద్దరూ కలిసి ఎందుకు సందడి చేస్తున్నారంటే.. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా సినిమా అప్‌డేట్‌లో భాగమే ఈ పిక్. వరుణ్, పూజా మెయిన్ లీడ్స్‌గా 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' అనే ఫుల్ లెంగ్త్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. రిలీజ్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో భాగంగా వదిలిన ఈ ఒక్క ఫోటో సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ముఖ్యంగా పూజా హెగ్డే బాలీవుడ్‌లో ఈ సినిమాతో సాలిడ్ కమ్‌బ్యాక్ ఇవ్వబోతోందని తెలుస్తోంది. ఈ ఫ్రెష్ పెయిర్ సిల్వర్ స్క్రీన్‌పై ఇంకెలాంటి మ్యాజిక్ చేయబోతుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సెన్సార్ ముగించుకున్న డెకాయిట్




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'డెకాయిట్'. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కిన రొమాంటిక్ రివెంజ్ డ్రామా ఏప్రిల్ 10న థియేటర్లకు రానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, టీజర్.. సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. సెన్సార్ బోర్డునుంచి ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికేట్ లభించింది.

ఇక ఈ యాక్షన్ థ్రిల్లర్ నిడివిని మేకర్స్ 2 గంటల 32 నిమిషాలుగా ఖరారు చేశారు. ఉత్కంఠభరితమైన కథాంశంతో సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా పాజిటివ్ ట్రెండ్‌ను చూపిస్తుండటం సినిమా క్రేజ్‌ను స్పష్టం చేస్తోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ ఈ చిత్రాన్ని నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన సినిమాలో అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, సునీల్ మరియు జైన్ మేరీ ఖాన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## మొదలైన 'వారణాసి' కౌంట్‌డౌన్



మహేష్ బాబు,రాజమౌళి కాంబోలో వస్తున్న గ్లోబల్ అడ్వెంచర్ 'వారణాసి' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాను సరిగ్గా ఏడాది తర్వాత.. అంటే ఏప్రిల్ 7, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా "మేము ఒక ఏడాది ముందుకు ప్రయాణిస్తే, అది షో టైమ్ అవుతుంది" అంటూ రిలీజ్ చేసిన మెసేజ్ సోషల్ మీడియాలో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేస్తోంది. ఎంఎం కీరవాణి కూడా తనవంతుగా '365' అని పోస్ట్ చేయడంతో అభిమానుల ఉత్సాహం రెట్టింపైంది. దీనికి కొనసాగింపుగా నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ, కీరవాణి మధ్య జరిగిన సరదా సంభాషణలో మొదటి పాట ఎప్పుడు వస్తుందని అడగడం సినిమా మ్యూజికల్ అప్‌డేట్‌పై ఆశలు పెంచింది. అంతేకాకుండా, సినిమా అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో సెట్స్ గురించి చేసిన ఫన్నీ పోస్ట్ చూస్తుంటే షూటింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అర్థమవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్న భారీ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.దాదాపు 1300 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ గ్లోబ్ ట్రాటింగ్ ఎపిక్ ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది.





## ఆదిత్యధర్ మాస్టర్ ప్లాన్?

'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం,ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆచిత్రంలో ప్రభాస్, సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్లను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో.. పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ప్లాన్ చేస్తున్నారట. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇదిఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి. ప్రభాస్ ప్రస్తుతం భారీ బడ్జెట్ చిత్రాలు చేస్తున్నాడు. ఆయన చేస్తున్న ఫౌజీ చిత్రంతోపాటు సలార్ మూవీపై అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

## అట్లీ.. అర్జున్.. అప్‌డేట్ ఇదే

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. నేడు అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా దీని టైటిల్‌ను ప్రకటించ నున్నట్టు వెల్లడించింది.

ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్కు సంబంధించిన పోస్టర్లు పంచుకుంటారు. కానీ, ఈ ప్రాజెక్టుకు సంబంధించి టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్ ముడిపడి ఉండే సైన్స్ ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కు పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలున్నట్టు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

## తిమ్మరాజుపల్లె టీవీ.. ట్రైలర్ డేట్ లాక్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా.. కెరీర్‌లో సరికొత్త అధ్యాయాన్ని మొదలుపెడుతున్నాడు. ఆయన నిర్మాణంలో వస్తున్న లేటెస్ట్ చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. ఈ సినిమా ద్వారా సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, వి. మునిరాజు దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నాడు.

కిరణ్ అబ్బవరం తన సొంత బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది. పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే రూరల్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా ప్రమోషన్లలో భాగంగా ఏప్రిల్ 9న చిత్ర ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్టు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేయగా, ట్రైలర్‌తో సినిమా రేంజ్‌ను మరింత పెంచాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఈ సినిమాలో ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్యనారాయణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి వంశీకాంత్ రేఖానా సంగీతాన్ని అందిస్తున్నారు. ఒక మారుమూల గ్రామంలోని పరిస్థితులను, అక్కడి మనుషుల ఎమోషన్స్‌ను ప్రతిబింబించేలా తెరకెక్కిన ఈ 'తిమ్మరాజుపల్లి టీవీ' ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి.

